# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





గోవిందపురంలో అట్టహాసంగా ప్రారంభమైన క్రీడ పోటీలు


విజయవాడ | సంపుటి:13 | సంచిక:214 | మంగళవారం | డిసెంబర్ 31, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


## బనకచర్లకు గోదావరి జలాలు

## తెలుగుతల్లికి జలహారతిగా నామకరణం



గోదావరి జలాలను రాయలసీమకు తరలించినట్లయితే ఆ ప్రాంతం సస్యశ్యామలం కావడమే కాకుండా , రాయలసీమలో కరవు మటుమాయం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.. ప్రభుత్వం భారీ ఎత్తున తీసుకువస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆ ప్రాజెక్టు పేరును ప్రకటించారు. 'తెలుగుతల్లికి జలహారతి' అని ప్రాజెక్టు పేరు వెల్లడించారు.ప్రాజెక్టు గురించి చెబుతూ, రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగితే రతనాల సీమ అవుతుందని అన్నారు. రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తరచుగా కరవు బారినపడుతున్నాయని వివరించారు.

పరీవాహక ప్రాంతాల్లోని రాష్ట్రాల నీటి వినియోగం కారణంగా కృష్ణా నదిలో తగినంత నీటి లభ్యత ఉండడం లేదని వివరించారు. ఒక్క గోదావరి నదిలో మాత్రమే ఆశించిన మేర జలాలు అందుబాటులో ఉంటున్నాయని చంద్రబాబు తెలిపారు.

గోదావరి నీటిని మళ్లించలగితే రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చని పేర్కొన్నారు. నదులు అనుసం ధానం చేయగలిగితే రాష్ట్ర వ్యవసాయ రంగానికి నీటి కొరత అనే మాట వినిపించదని స్పష్టం చేశారు.

## ప్రజాభిప్రాయానికి తగ్గట్టే రాష్ట్రంలో పాలన

**-అధికారులు తమ పనితీరుతో మెప్పించాలి**

**-ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రజాభిప్రాయానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రంలో పాలన కొనసాగించాలని, అధికారులు తమ పనితీరుతో ప్రజల్ని మెప్పించాలని, అప్పుడే ప్రజారంజక పాలన సాకారమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.

ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలుపై ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయ సేకరించి అందుగుతగ్గట్టు అధికారులు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. సోమవారం సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఇకపై ప్రతి సోమవారం రియల్‌టైమ్ గవర్నెన్స్‌పై సమీక్ష ఉంటుందన్నారు. ఉచిత ఇసుక విధానం సక్రమ అమలుకు రీచ్‌ల్లో సీసీ కెమెరాలు, వాహనాల జీపీఎస్ ద్వారా పర్యవేక్షణ జరగాలని, ఇసుక విధానంపై ఎప్పటికప్పుడు ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాన్ని సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు.

**ఆర్టీసీ, దేవాలయాలు, ఆసుపత్రుల్లో క్యూఆర్ కోడ్**

దేవాలయాలకు వెళ్లే భక్తులు, ఆర్టీసీ ప్రయాణికులు, ఆసుపత్రులకు వచ్చే రోగుల నుంచి కూడా వారికి అందుతున్న సేవలపై అభిప్రాయం తెలుసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని బస్ స్టేషన్లు, ఆర్టీసీ బస్సుల్లో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణికుల అభిప్రాయాలను వేగంగా తెలుసుకుని తదనుగుణంగా ఆర్టీసీ పనితీరు మెరుగుపరుకోవచ్చన్నారు.

మిగతా 2లో

## గోటితోపోయే దానిని గొడ్డలి వరకు తెచ్చారు..

### సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**-మంగళగిరిలో మీడియాతో మాట్లాడిన జనసేనాని**

**-బన్నీ విషయంలో తెర ముందు, వెనుక ఏం జరిగిందో తనకు తెలియదన్న పవన్**

**-అల్లు అర్జున్ తరపున బాధిత కుటుంబం వద్దకు ముందే వెళ్లి ఉండాల్సిందని వ్యాఖ్య**

**-ఇలాంటి ఘటనల్లో పోలీసులను తప్పుపట్టలేనన్న డిప్యూటీ సీఎం**



ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-

ఈ నెల 4న 'పుష్ప2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన, నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ వివాదంపై తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. మంగళగిరిలో జనసేనాని మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లా డారు. ఈ సందర్భంగా గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకు తెచ్చారని పవన్ పేర్కొన్నారు. "బన్నీ విషయంలో తెర ముందు, వెనుక ఏం జరిగిందో నాకు తెలియదు. ఇలాంటి ఘటనల్లో పోలీసులను తప్పు పట్టను. చట్టం అందరికీ సమా నమే. పోలీసులు తప్పకుండా భద్రత గురించి ఆలోచిస్తారు. థియేటర్ స్టాఫ్ అల్లు అర్జున్‌కు ముందు చెప్పి ఉండాల్సింది. ఆయన కూర్చున్నాక చెప్పి తీసుకెళ్లాల్సింది. చెప్పినా ఆయనకు ఆ అరుపుల్లో సరిగా వినిపించకపోవచ్చు. అల్లు అర్జున్ తరపున బాధిత కుటుంబం వద్దకు ముందే వెళ్లి ఉండాల్సింది. చిరంజీవి కూడా గతంలో ఫ్యాన్స్‌తో కలిసి థియేటర్‌లో సినిమాలు చూసేవారు. కానీ, ఆయన ముసుగు వేసుకుని ఒక్కరే థియేటర్‌కు వెళ్లేవారు. ఇక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కింది స్థాయి నుంచి వచ్చిన గొప్ప నాయకుడు. వైసీపీ విధానాల తరహాలో అక్కడ ఆయన వ్యవహరించలేదు. ఆ రాష్ట్రంలో బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపునకు అవకాశం ఇచ్చారు" అని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.



**- చంద్రబాబుతో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సమావేశం**

**-తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై చర్చ**

**-వారానికి నాలుగు సిఫార్సు లేఖలకు సీఎం అంగీకారం**

## తిరుమల దర్శనం... తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు చంద్రబాబు అంగీకారం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబుతో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ (టీటీడీ) బీఆర్ నాయుడు సమావేశమయ్యారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులను కూడా అంగీకరించాలని ఇటీవల తెలంగాణకు చెందిన పలువురు నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీటీడీ చైర్మన్... ఏపీ సీఎంతో సమావేశమయ్యారు.తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖపై చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. వారానికి నాలుగు సిఫార్సు లేఖలకు చంద్రబాబు అంగీకారం తెలిపారు. రెండు బ్రేక్ దర్శనం, రెండు రూ.300 దర్శనానికి సంబంధించిన లేఖలను అనుమతించేందుకు సీఎం అంగీకరించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సిఫార్సు లేఖలను అంగీకరించాలని నిర్ణయించారు. ఈ మేరకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.



## రాష్ట్రానికి మరో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రానికి మరో లక్షా 82 వేల 162 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. 2 లక్షల 63 వేల 411 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. క్లీన్ ఎనర్జీ పాలసీతో సంస్థలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయి. ఎస్ఐపీబీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదించారు.

## నాగబాబు ముందు ఎమ్మెల్సీ అవ్వాలి

### ఆ తర్వాతే మంత్రి పదవి: పవన్ కల్యాణ్

**-తనతో పాటే పని చేసినందుకే పార్టీ పరంగా గుర్తింపు**

**-నాదెండ్ల, కందుల, హరిప్రసాద్ లకు పార్టీ సేవలకు గుర్తింపుగానే పదవులు**

**-నాగబాబు వారసత్వ రాజకీయ జీవి కాదు**

**-స్వతంత్రంగానే పార్టీలో ఎదిగిన నేత**

**-ఇక నెలలో సగం రోజులు జిల్లా పర్యటనలలోనే**

**-ఆరు నెలల్లో అన్ని జిల్లాల పర్యటనలు పూర్తి చేస్తాం**

**-ప్రజల ఇచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా పాలనలో ముందుకెళ్తాం**



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాజకీయాల్లో పని తీరే ప్రామాణికమని, కలిసి పని చేసిన వారిని గుర్తించాల్సిన బాధ్యత తనకు ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తన సోదరుడు నాగబాబు పార్టీ కోసం ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా తనతో పాటు సమానం పని చేశారని చెప్పారు.. వైసీపీ నేతలతో తిట్లు తిన్నా పార్టీ కోసం నాగబాబు నిలబడ్డారన్నారు. ఇక్కడ కులం, బంధుప్రీతి కాదన.. పనిమంతుడా కాదా? అన్నది చూడాల్సి ఉందన్నారు.. పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా అయనను రాజ్యసభకు పంపాలని భావించా మన్నారు. అయితే అది సాధ్యం కాకపోవడంతో ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించనున్నామని చెప్పారు. మార్చిలో శాసన మండలికి జరిగే ఎన్నికలలో నాగబాబు కు అవకాశం ఇస్తామని, అ తర్వాత చంద్రబాబు ఆయనను తన కేబినెట్ లోకి తీసుకుంటారని వెల్లడించారు.

మిగతా 2లో



## ఎస్సీ వర్గీకరణపై గుంటూరులో అభిప్రాయ సేకరణ జరిపిన ఏకసభ్య కమిషన్

ప్రజాభూమిప్రతినిధి,గుంటూరు:-

ఎస్సీ వర్గీకరణపై నియమించిన ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా నేడు గుంటూరు కలెక్టరేట్ లో అభిప్రాయ సేకరణ జరిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ సామాజిక వర్గాలకు చెందిన నేతలు రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రాలు అందించారు. లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణి క్యాల రావు మాట్లాడుతూ, గత పాల కులు కొన్ని కులాలను భుజాన వేసుకున్నారని, తద్వారా మిగిలిన కులాల వారికి రిజర్వేషన్ల ఫలాలను దూరం చేశారని విమర్శించారు. ఆయా కులాలకు ఎస్సీ వర్గీకరణ ద్వారా మేలు చేసేందుకు చంద్రబాబు ముందుకొచ్చారని తెలిపారు.

మిగతా 2లో

## అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్.. ఇస్రో కీలక ప్రకటన



ప్రజాభూమిప్రతినిధి,శ్రీహరి కోట

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. ఇస్రో సోమవారం (డిసెంబర్ 30) స్పేడెక్స్‌ను ప్రయోగించనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరి కోటలోని షార్ నుంచి స్పేడెక్స్ ప్రారంభానికి కొద్ది గంటల ముందు ఇస్రో కీలక ప్రకటన చేసింది.

మిగతా 2లో

ప్రజాభూమి

## అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్..ఇస్రో కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి

తొలుత సోమవారం రాత్రి 9.58 గంటలకు పీఎస్ఎల్వీ సీ60 రాకెట్‌ను ప్రయోగించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్ వల్లే అనుకున్న సమయానికి జరగాల్సిన ప్రయోగానికి అంతరాయం ఏర్పడినట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమ్‌నాథ్ తెలిపారు. రాకెట్ వెళ్లాల్సిన అదే కక్ష్యలో ఇతర ఉపగ్రహాలు అనుసంధానం చెందడం వల్ల ఈ పరిస్థితికి దారితీసింది.

దీంతో ప్రయోగం రెండు నిమిషాలు ఆలస్యం అయిందని ఆయన వివరించారు. 9.58 గంటలకు బదులుగా 10 గంటల 15 సెకన్లకు రీషెడ్యూల్ చేశామని సోమ్‌నాథ్ వెల్లడించారు. కొన్ని ఉపగ్రహాలు ఇదే దారిలో వస్తున్నట్లు ఇస్రోలోని నిపుణులు గుర్తించారు. అందుకే రెండు నిమిషాలు ఆలస్యంగా స్పేడెక్స్‌ను ప్రయోగిస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది.

# తెలుగుతల్లికి జలహారతిగా నామకరణం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

బనకచర్లకు నీటిని తీసుకెళ్లగలిగితే నదుల అనుసంధానం పూర్తై రిజర్వాయర్ల అనుసంధానం కూడా పూర్తవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన దాదాపు రాష్ట్రమంతా అనుసంధానమై అదనపు ఆయకట్టు వస్తుందని తెలిపారు. గోదావరి -బనకచర్ల అనుసం ధానం పూర్తైతే తెలుగుతల్లికి జలహారతి ఇచ్చినట్లేనని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు.మూడు దశల్లో ప్రాజెక్టు పూర్తికి ప్రణాళికలు చేపట్టామని తెలిపారు. పోలవరం నుంచి కృష్ణానదికి గోదావరి వరద నీరు మళ్లించటం మొదటి దశ అన్న సీఎం, రెండోదశలో బొల్లాపల్లి జలాశయం నిర్మించి అక్కడికి నీళ్లు తరలిస్తామని వెల్లడించారు. మూడోదశలో బొల్లాపల్లి నుంచి బనకచర్ల రెగ్యులేటర్‌కు నీటిని మళ్లిస్తామన్నారు. బనకచర్ల రాయలసీమకు గేట్ వే కానుందని తెలిపారు. ఈ బృహత్తర ప్రాజెక్టు ద్వారా రాయలసీమ జిల్లాలతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ప్రయోజనం ఉంటుందన్నారు. దాదాపు 80 వేల కోట్లతో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తే రాష్ట్రానికి ఎంతో ఆదాయం వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి గేమ్ ఛేంజర్:** గోదావరి -బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. సమగ్ర నదుల అనుసంధానంతోనే రాష్ట్రంలో కరవు, ఇతర విపత్తులు ఎదుర్కోగలమని తెలిపారు. ప్రభుత్వం సక్రమంగా పనిచేసి నీటిని ఒడిసిపట్టుకోవటంతో 729 టీఎంసీల నీరు నిల్వచేసుకోగలిగామన్నారు. సమగ్ర నదుల అనుసంధానం చేస్తే భవిష్యత్తులో నీటి సమస్యలు ఉండవని సీఎం స్పష్టం చేశారు. ఖరీఫ్ తర్వాత ఇంతపెద్ద మొత్తంలో నీటిని నిల్వ చేయటం చరిత్రలో ఇదే ప్రథమమని అన్నారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌లో నీటి పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని వెల్లడించారు.రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఎన్టీఆర్ సీఎం అయ్యే వరకూ నీటి పరిరక్షణ చర్యలు మాటలకే పరిమితమయ్యాయని విమర్శించారు. తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా ఎన్టీఆర్ రాయ ల సీమకు నీళ్లు తీసుకొచ్చిన నాయకుడని ప్రశంసించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ 90శాతం ప్రాజెక్టులు తెలుగుదేశం ప్రభు త్వమే చేపట్టి పూర్తి చేసిందన్నారు. ఉత్తరాంధ్రలో నీటివనరుల మౌలిక సదుపాయాలు తక్కువ ఉండటం వల్ల వర్షపాతం ఉన్నా నీటి సమస్యలు ఎక్కువని అన్నారు. రాయలసీమకు నీళ్లవ్వగలిగితే రత్నాల సీమ చేయొచ్చని అభిప్రాయపడ్డారు. రాయలసీమకు నీళ్లిస్తే, డెల్టాకంటే ఆ ప్రాంతానికి ఎక్కువ ఆదాయం వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

**3 ఏళ్లలో గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును పూర్తి:** డబ్బుంటే 3 ఏళ్లలో గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును పూర్తి చేయొచ్చని చంద్రబాబు తెలిపారు. ప్రధాని మోదీకి ఈ ప్రాజెక్టు నివేదిక పంపిస్తున్నామన్నారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో దీనిపై ఇప్పటికే మాట్లా డామని తెలిపారు. కేంద్రమే మొత్తం భరించ లేదు కాబట్టి హైబ్రిడ్ మోడల్‌లో నిధుల సమీకరణ ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. గోదావరి -బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు పూర్తైతే దేశంలోనే అతిపెద్ద ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.

**చరిత్ర తిరగరాయబోయే ఈ ప్రాజెక్టు:** ఈ ప్రాజెక్టు వల్ల 80 లక్షల మందికి తాగునీరు అందుతుందని తెలిపారు. 7.5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు వస్తుందని వ్యాఖ్యానించారు. దాదాపు 48 వేల ఎకరాల భూ సేకరణ అవసరమని వివరించారు. అటవీ భూమి 17 వేల ఎకరాల అవసరం అవుతుందన్నారు. చరిత్ర తిరగరాయబోయే ఈ ప్రాజెక్టును ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు. రాబోయే తరాలకు నీటి సమస్య లేకుండా చేసే ఈ ప్రాజెక్టుపై ప్రజల్లో కూడా చర్చ జరగాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**హైబ్రీడ్ విధానంలో పూర్తిచేసే ఆలోచన:** గోదావరి -బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును హైబ్రీడ్ విధానంలో పూర్తిచేసే ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ప్రైవేటు సంస్థలు ప్రాజెక్టు చేపడితే తర్వాత ప్రభుత్వం వాటికి చెల్లింపులు చేసే హైబ్రీడ్ విధానం రాజస్థాన్‌లో చేశారని గుర్తు చేశారు. రహదారులు నిర్మాణం ఎలా జరుగుతోందో, ప్రాజెక్టులు నిర్మాణం కూడా ప్రైవేటు సంస్థలు చేపట్టి నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు.వయబిలిటీ గ్యాప్ ఫండ్ వరకూ ప్రభుత్వం ఇస్తుందని తర్వాత సకాలంలో నీరిస్తేనే చెల్లింపులు చేసే హైబ్రీడ్ విధానంపై ఆలోచనలు చేస్తున్నామన్నారు. డీపీఆర్ పూర్తి చేసి 2-3 నెలల్లో టెండర్లు పిలుస్తామని వెల్లడించారు. ప్రపంచం మొత్తం ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ వైపు పయణిస్తోందని తెలిపారు. మనమూ ఆ దిశగా ఆలోచనలు చేయాల్సి ఉందని స్పష్టం చేశారు. సగటు యూనిట్ విద్యుత్ ధరను 5.18 నుంచి 4.80 రూపాయలకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకు వినూత్న ఆలోచనలు చేస్తున్నామన్న సీఎం, వచ్చే 5 ఏళ్లలో విద్యుత్ రంగంలో వినూత్న మార్పు చూస్తారని తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణపై గుంటూరులో అభిప్రాయ సేకరణ జరిపిన ఏకసభ్య కమిషన్

మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్ల ఫలాలు అందరికీ అందితేనే అంబేద్కర్ కల నిజమవుతుందని అన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ స్పందిస్తూ... మాదిగలు రిజర్వేషన్ ఫలాలను తక్కువగా పొందుతున్నారని వివరించారు. ఎస్సీ వర్గీకరణ చేయడమే న్యాయబద్ధం అని స్పష్టం చేశారు. దీనిపై మాలలు, మాదిగలు ఏకాభిప్రాయం కలిగి ఉన్నారని అనుకుంటున్నట్టు తెలిపారు. మాదిగలకు అన్యాయం జరిగిందని మాలలు కూడా చెప్పడం గమనార్హం అని డొక్కా మాణిక్య వరప్రసాద్ వ్యాఖ్యానించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. వెనుకబడిన అన్ని వర్గాలకు న్యాయం జరగాలని కోరుతున్నామని స్పష్టం చేశారు. త్వరితగతిన వర్గీకరణ చేసి అన్ని వర్గాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్చిన నేపథ్యంలో, ఏపీ ప్రభుత్వం ఇటీవల రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా సభ్యుడిగా ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటు చేసింది. గత కొన్ని రోజులుగా రాజీవ్ రంజన్ మిశ్రా వివిధ జిల్లా కేంద్రాల్లో అభిప్రాయసేకరణ జరుపుతున్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను... ఆర్థిక సాయం చేయండి: మనీష్ సిసోడియా



న్యూఢిల్లీ:ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత మనీష్ సిసోడియా సోమవారం నాడు ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫాంను ప్రారంభించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తనకు ఆర్థిక సాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే ఆయన క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫాంను ప్రారంభించారు. సిసోడియా ఢిల్లీలోని జంగ్‌పుర అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయనున్నారు. 2015 నుంచి అతను పట్‌పర్‌గంజ్ నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. జంగ్‌పుర్ నుంచి పోటీ చేసేందుకు తాను క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫాంను ప్రారంభించానని సిసోడియా వెల్లడించారు. ఎన్నికల్లో పోటీ చేసి, విజయాలు సాధించానంటే అందుకు ప్రజలే కారణమన్నారు. వారి ఆర్థిక సహకారం వల్లే పలుమార్లు గెలిచినట్లు చెప్పారు. ఈ ఎన్నికల్లోనూ మీ ఆర్థిక సాయం కావాలంటూ ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సాధారణ కాంగ్రెస్ కార్యకర్తకు దక్కిన గౌరవం కూడా పీవీకి దక్కలేదు: కిషన్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణవాడైన పీవీ నర్సింహారావు పట్ల సోనియా గాంధీ అమర్యాదగా ప్రవర్తించారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సాధారణ నాయకుడికి దక్కిన గౌరవం కూడా మన తెలంగాణ బిడ్డ పీవీకి ఆనాడు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పీవీ అంతిమ సంస్కారాలు ఢిల్లీలో జరపడానికి వీల్లేదని సోనియా నాడు హుకుం జారీ చేశారని మండిపడ్డారు. పీవీ నర్సింహారావు భౌతికకాయాన్ని హైదరాబాద్‌కు పంపించారన్నారు.

మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అన్నారు. తాను కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఆయన వీల్ చైర్‌లో రాజ్యసభకు వచ్చారని తెలిపారు. ఎన్నోసార్లు మన్మోహన్ సింగ్‌కు నమస్కరించే అవకాశం తనకు దక్కిందన్నారు. ఎన్నో ఒత్తిళ్ల మధ్య ఆయన పదేళ్లు ప్రధానిగా పని చేశారని ప్రశంసించారు. మన్మోహన్ సింగ్ మరణాన్ని కూడా కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాజపేయికి ఏర్పాటు చేసినట్లుగానే మన్మోహన్ సింగ్‌కు కూడా స్మారక కేంద్రం ఏర్పాటు చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో ప్రధాని మోదీ ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారన్నారు. కేంద్రాన్ని, మోదీని విమర్శించే నైతిక అర్హత రాహుల్ గాంధీకి లేదన్నారు.

# ప్రజాభిప్రాయానికి తగ్గట్టే రాష్ట్రంలో పాలన

మొదటిపేజీ తరువాయి

బస్సు సమయానికి వచ్చిందా లేదా.? బస్సు డ్రైవర్, కండక్టర్లు, సమాచార, ఇతర సిబ్బంది ప్రవర్తన సంతృప్తిగా ఉందా లేదా అనే దానిపై ఈ క్యూఆర్ కోడ్‌ల ద్వారా అభిప్రాయాన్ని తెలుసుకోవచ్చన్నారు. రాష్ట్రంలోని దేవాలయాల్లో కూడా క్యూఆర్ కోడ్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశిం చారు. ముందుగా ఏడు పెద్ద దేవాలయాల్లో ప్రయోగాత్మకంగా ఈ క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి, అక్కడి పరిసరాల పరిశుభ్రత, మౌలికసదుపాయాలు, నిర్ణీత వేళకు దర్శ నం, క్యూలైన్ల నిర్వహణ, ప్రసాదాల నాణ్యత ఎలా ఉందనే అంశాలపై భక్తుల నుండి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో కూడా క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి రోగులకు అందే సేవలపై అభిప్రాయ సేకరణ చేయాలన్నారు. ముఖ్యంగా వైద్యులు అందుబాటులో ఉన్నారా, మందులు ఆసుపత్రిలో ఇచ్చారా లేక బయట కొనుగోలు చేశారా, ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అనే ప్రశ్నల ద్వారా అభిప్రాయాలను సేకరించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక్క ఆరోగ్య విభాగానికే ఎప్పుడూ లేనివిధంగా బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లు కేటాయించామని, ఆ స్థాయిలోనే ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించాలన్నారు.

**రోడ్ల మరమ్మతులపైనా అభిప్రాయ సేకరణ**

రాష్ట్రంలో రూ.860 కోట్లతో జరుగుతున్న రోడ్ల మరమ్మతులపైనా స్థానిక ప్రజల అభిప్రాయాలను సేకరించాలన్నారు. తద్వారా ఏవైనా ఫిర్యాదులు, అసంతృప్తి ఉంటే దానికి గల కారణాలను విశ్లేషించి పనులు మెరుగుపరచాలన్నారు. ఇప్పటి వరకు 6,228 కి.మీ మేర రహదారులపై గుంతలు పూడ్చినట్లు అధికారులు సీఎంకు వివరించారు. దీపం పథకం, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి కూడా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. పింఛను పంపిణీలో కూడా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను ఇస్తున్నారా లేదా అనేది జీపీఎస్ అనుసంధానం ద్వారా తెలుసుకోవాలన్నారు. బెల్టు షాపులు ఎక్కడైనా ఉన్నాయా అన్న సమాచారాన్ని ప్రజల నుంచి తీసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు.

**ప్రభుత్వ సామాజిక ఆస్తులకు జీఐఎస్**

రాష్ట్రంలోని ప్రభుత్వ సామాజిక ఆస్తులను జీఐఎస్ ద్వారా గుర్తించే ప్రక్రియ కొలిక్కి వచ్చిందని అధికారులు తెలిపారు. 15,425 పంచాయతీలకు గాను 2,044 పంచా యతీల్లో ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తయ్యిం దని, మిగిలనవి కూడా జనవరిలోపు పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో 47,34,097 మంది పౌరులకు సంబంధించిన సమాచారం లేదని, అందులో ఇప్పటికే కొంతమంది డేటాను సేకరించామని ఇంకా మిగిలిన 31.17 లక్షల మంది డేటా జనవరి నెలాఖరులోపు సేకరిస్తామన్నారు. అలాగే 6 ఏళ్ల వయసులో పున్న 10.23 లక్షల మంది చిన్నారులకు ఆధార్ లేదని, వాళ్లకు కూడా ఆధార్ ఇస్తామని అధికారులు తెలిపారు. 17 శాఖలకు సంబంధించి డేటా అనుసంధాన ప్రక్రియ వేగంగా జరుగుతోందని చెప్పారు. డ్రోన్ల సేవలు రాష్ట్రంలో ఎవరికి అవసరం ఉందో ఆ సమాచారాన్ని సేకరించాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులకు డ్రోన్లు వినియోగం అందుబాటులోకి తెస్తే వారికి సమయంతో పాటు అదనపు ఖర్చు తగ్గుతుందని అన్నారు. ఇకనుంచి టెక్నాలజీ ఇంటిగ్రేషన్‌తో పాటు ఆడిట్ కూడా ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త సంవత్సరం నుంచి పాలనలో గేరు మార్చబోతున్నామని, వేగం పెంచుతామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ వేగానికి తగ్గట్టు అధికారులంతా పనిచేయాలని చెప్పారు.

# ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం




ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

2024 సంవత్సరంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నామని విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో గతేడాదితో పోల్చితే నేరాల సంఖ్య స్వల్పంగా తగ్గిందన్నారు. అయితే గతంలో కంటే హత్యాయత్నం కేసులు పెరిగాయని, కేవలం ఆరు నెలల కాలంలోనే 92 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ జిల్లా వార్షిక నేర సమీక్ష సమావేశం - 2024 నిర్వహించారు.ఈ సందర్భంగా విజయవాడ సీపీ ఎస్.వి.రాజశేఖర్ బాబు మాట్లాడుతూ, జిల్లాలో నేరాలను అరికట్టేందుకు అనేక సంస్కరణలు తీసుకొచ్చామని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ను మరింతగా పటిష్టం చేశామని తెలిపారు. అస్త్రం యాప్‌ను ఉపయోగించి దసరా ఉత్సవాల్లో ట్రాఫిక్ ను సమర్ధవంతంగా నియంత్రించామని వెల్లడించారు.

డ్రోన్ పోలీసింగ్, క్లౌడ్ పెట్రోల్ విధానాన్ని తెచ్చామని కమీషనర్ తెలిపారు. త్వరలో అస్త్రం యాప్ పై సెమినార్ నిర్వహిస్తామన్నారు. సైబర్ క్రైమ్ పై అవగాహన కోసం సైబర్ సిటిజన్ యాప్ ను రూపొందించామన్నారు. 3 లక్షల మందిని సైబర్ సిటిజన్ యాప్ లో భాగస్వాములను చేసినట్లు వివరించారు.బ్యాంకర్స్ మీటింగ్ ద్వారా డిజిటల్ అరెస్ట్ నేరాలను పూర్తిగా నిలువరించామని సీపీ రాజశేఖర్ బాబు స్పష్టం చేశారు. అలాగే ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. బుడమేరు వరదలు మాకొక సవాల్ అని, వరదల్లో పోలీసులు విశిష్టమైన సేవలు అందించారని గుర్తుచేశారు. గతేడాదితో పోల్చితే నేరాల సంఖ్య స్వల్పంగా తగ్గిందన్నారు. అయితే గతం కంటే హత్యాయత్నం కేసులు పెరిగాయని, కేవలం ఆరు నెలల కాలంలోనే 92 హత్యాయత్నం కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. సైబర్ నేరాలు 73.14 శాతం, 15.94 శాతం ఎస్సీ, ఎస్టీ కేసులు పెరిగాయన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరిగాయని సీపీ ఎస్.వి.రాజశేఖర్ బాబు చెప్పారు.గత మూడు నెలల్లో గణనీయంగా ట్రాఫిక్ రద్దీ పెరిగిందన్నారు. 1350 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గంజాయి కేసుల్లో 267 మంది అరెస్ట్ చేశామని వివరించారు. 116 మంది పై ఎన్డీపీఎస్ సస్పెక్ట్,రౌడీషీట్లు నమోదు అయ్యాయని తెలిపారు. గతంలో కంటే రౌడీ, క్రైమ్ సస్పెక్ట్, కేడీ, డీసీ షీట్ హోల్డర్స్ సంఖ్య పెరిగిందన్నారు. కేవలం ఆరు నెలల్లో రౌడీ, క్రైమ్ సస్పెక్ట్, కేడి, లా &ఆర్డర్ సస్పెక్ట్, డీసీ షీట్ల సంఖ్య - 3,497 గా నమోదు అయ్యిందన్నారు. డిజిటల్ అరెస్ట్ కేసుల్లో గోల్డెన్ అవర్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. గోల్డెన్ అవర్ లో ఫిర్యాదు చేసిన ఒక కేసులో రూ.45 లక్షలు పోగొట్టుకుంటే, రూ.35 లక్షలు రికవరి చేశామని విజయవాడ పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు తెలిపారు.

## గోవిందపురంలో అట్టహాసంగా ప్రారంభమైన క్రీడ పోటీలు

నియోజకవర్గస్థాయి గ్రిక్స్ పోటీలను ప్రారంభించిన ఎంఎల్ఏ గౌతు శిరీష




ఎంఎల్ఏ తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ఈశ్వరరావు మరియు రమణ

ప్రజాభూమిప్రతినిధి,శ్రీకాకుళం:-

నియోజవర్గ స్థాయి క్రీడా ( గ్రిక్స్ ) పోటీలను ఎంఎల్ఏ గౌతు శిరీష ప్రారంభించారు. సోమవారం వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు మరియు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు మరియు మరియు వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ తో కలిసి క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ పెడరేషన్ శ్రీకాకుళం ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14, 17 బాలబాలికల నియోజవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ శిరీష మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబరిచి రాణించాలని కోరారు. క్రీడల వల్ల శరీరానికి కావలసిన వ్యాయామం, ఆరోగ్యం, దృఢంగా ఏర్పడుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు మండల టీడీపీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## నాగబాబు ముందు ఎమ్మెల్సీ అవ్వాలి

మొదటిపేజీ తరువాయి

ఇక నాదేండ్ల మనోహర్ కులంతో సంబం ధం లేకుండా పార్టీని అంటిపెట్టుకుని ఉండ టంతో పాటు పార్టీ విజయానికి ఎనలేని కృషికి ప్రతిఫ లం గాను అమాత్య పదవి దక్కిందన్నారు.. ఇక హరి ప్రసాద్ తొలి నుంచి తనకు తోడుగా ఉంటూ పార్టీని బలోపేతం చేశారని అందుకే ఆయనను ఎమ్మెల్సీ ని చేశామన్నారు.. మంత్రి గా బాధ్యతలు నిర్వహిస్తున్న కందుల దుర్గేష్ కులం ఏమిటో ఇప్పటివరకు తనకు తెలీయ ద న్నారు.. పార్టీకి ఆతడు చేసిన సేవలకు గుర్తింపుగానే మంత్రి పదవి ఇచ్చామ న్నారు.. పార్టీ కోసం పని చేసే వారికి కులం, మతం, ప్రాంతంలో ఎటువంటి సంబంధం లేకుండా గుర్తింపు ఇస్తామని పవన్ చెప్పారు.

**వచ్చే నెల నుంచి జిల్లాలో పర్యటన**

ఇకపై నెలలో సగం రోజ లు ప్రజల మధ్యలోనే ఉంటా నని చెప్పారు పవన్ కల్యాణ్.. జనవరి 15 తర్వాత 14 రోజుల పాటు జిల్లాలో పర్యటిస్తానని తెలిపా రు..

అరు నెలల పాటు అన్ని జిల్లాలో నూ పర్యటిస్తానని వెల్లడించారు..ప్రజలు ఇచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా పాలనలో ముందుకు వెళతామని జనసేనాని వెల్లడించారు.

అక్టోబర్,

3 మంగళవారం , డిసెంబర్ 31, 2024
Tuesday, December 31, 2024
ప్రజాభూమి
ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 70 అర్జీలు

## - ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిపెట్టి పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించారు. అర్జీలను స్వీకరించిన అనంతరం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో నమోదయ్యే అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు నిర్దేశ గడువులోగా తగిన పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూకు 25, ఎంఏయూడీకి 13, పోలీస్ 6, విద్య 5, పంచాయతీరాజ్ 4, డీఆర్డీఏకు 3 అర్జీలురాగా ఏపీసీపీడీసీఎల్, మైన్స్ అండ్ జియాలజీ, గ్రామీణ నీటి సరఫరా విభాగాలకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. ఆరోగ్యం, వ్యవసాయం, గృహ నిర్మాణం, పొల్యూషన్, ఉపాధి కల్పన, సర్వే అండ్ సెటిల్‌మెంట్, పశు సంవర్ధక, పారిశ్రామిక శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి పి.జ్యోతి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

## డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించినకమిషనర్ భావన ..




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికికమిషనర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 8 మంది డయల్ యువర్ కమిషనర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా 28 సమస్యలపై అర్జీలు అందాయి. వాటిపై కమిషనర్ భావన సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, కార్పొరేషన్ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

# గోపాలమిత్రలకు కనీసవేతనాలు చెల్లించాలి



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

పశుసంవర్ధక శాఖ జిల్లా కార్యాలయంలో గోపాలమిత్ర సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్వ సభ్యుల సమావేశం సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అంబేడ్కర్ కోనసీమ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎన్. బలరాం మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో పాడి రైతులకు, పశువుల పెంపకం, వాటికి తీసుకోవాల్సిన ఆరోగ్య జాగర్తలు, టీకాలు విషయంలో అవగాహన కల్పిస్తూ రైతుల ఆదాయం పెంచడంలో కీలకంగా వ్యవహరిస్థారని, వీరికి రాష్ట్ర ప్రభుత్వం 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని అప్పటి వరకు కనీసవేతనం 26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాకినాడ, కోనసీమ జిల్లా కమిటీలను ఏర్పాటు చేసుకున్నారు. కాకినాడ జిల్లా అధ్యక్షులుగా బి.నానాజి, ఉపాధ్యక్షులుగా సత్య నాగకృష్ణ , ప్రధాన కార్యదర్శిగా ఎస్.సత్యన్నారాయణ , సహాయ కార్యదర్శిగా వై.సత్యన్నారాయణ, కోసాధికారిగా కె.సిహెచ్.అప్పన్న, కమిటీ సభ్యులుగా ఎస్.వెంకటలక్ష్మి, బి.రాజబాబు, ఎస్.ప్రసాద్, బి.కాశీ విశ్వనాధం తదితరులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులుగా సిహెచ్.సురేష్, ఉపాధ్యక్షులుగా సిహెచ్. మూర్తి, ప్రధాన కార్యదర్శిగా ఎం.రతన్ రాజు, సహాయ కార్యదర్శిగా వై.శ్రీనివాసరావు, కోసాధికారిగా కె.వెంకటరావు, కమిటీ సభ్యులుగా వై.గోవింద్, ఎం.సంజీవరావు, సిహెచ్.రాజ్ కుమార్, ఎం.శ్రీనివాస్, బి.వెంకటేశ్వరరావు, కె.గోపాలకృష్ణలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# భూ సమస్యల పరిష్కారానికె రెవిన్యూ సదస్సులు




ప్రజాభూమి, వి.ఆర్.పురం

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు ముఖ్య ఉద్దేశం గ్రామాల్లో నెలకొని ఉన్న భూ సమస్యలను పరిష్కరించడానికె ఉపయోగపడతాయని, తహసిల్దార్ సరస్వతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రేకపల్లి పంచాయితీ రేకపల్లి గ్రామంలో సర్పంచ్ పూనెం సరోజినీ అధ్యక్షతన రెవెన్యూ సదస్సును అధికారులు నిర్వహించారు. జరిగిన ఈ రెవెన్యూ సదస్సులో పలు భూ సమస్యల పైన స్థానిక ప్రజలు అధికారులకు దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ మీఅందరి ఆశలు, ఆకాంక్షల మేరకు ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం ఇది, గ్రామాల్లోని భూ సమస్యల పరిష్కారానికి ఈ రెవెన్యూ సదస్సులోని ఏర్పాటు చేశారని ఈ రెవెన్యూ సదస్సులను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిసాచట్టం కార్యదర్శి సార పాండు, ఉపాధ్యక్షులు,వేటకాని సూరిబాబు, ఉప సర్పంచ్, నాయకులు మాధిరెడ్డి సత్తిబాబు, చిక్కాల బాలకృష్ణ (బాలు) పంకు సత్తిబాబు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, పాల్గొన్నారు.

# 11వ రాష్ట్రస్థాయి అంతర పాఠశాలల సంస్కృతిక పోటీల క్రియ పండుగలో మాధురి విద్యాలయ విద్యార్థుల ప్రతిభ




ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణానికి చెందిన మాధురి విద్యాలయాల విద్యార్థిని విద్యార్థులు 11 వ రాష్ట్ర స్థాయి అంతర పాఠశాల సంస్కృతిక పోటీలు క్రియ పిల్లల పండుగ జేఎన్టీయూకెలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాష్ నారాయణ హాజరయ్యారు ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుంచి ఈ పోటీల్లో పాల్గొనేందుకు సుమారు 10 వేల మందికి పైగా ఈ పోటీల్లో పాల్గొంన్నారు.దీనిలో గొల్లప్రోలు మాధురి విద్యాలయ విద్యార్థులు పలు ప్రోగ్రాంలో పాల్గొని తమ ప్రతిభను చదువులనే కాకుండ ఇతర రంగాల్లో కూడా చూపించి పలు బహుమతులను గెలుచుకున్నారు. విజేతలకు మాధురి విద్యా సంస్థ చైర్మన్ కదారి తమ్మయ్య నాయుడు అభినందించారు. మాధురి విద్యాలయ విద్యార్థులు గెలుపొందిన స్థాయిలు పోస్టర్ ప్రదర్శన సీనియర్లు మరియు రాష్ట్ర స్థాయి ద్వితీయ, పోస్టర్ ప్రెజెంటేషన్ జూనియర్స్ ప్రథమ, కథా విశ్లేషణ సీనియర్లు తృతీయ, బుర్ర కథజూనియర్స్ ద్వితీయ స్థానాలలో గెలుపొందారు.

# నూతన ఒరవడితో నిర్మాణాత్మక అభివృద్ధి- స్వర్ణాంధ్ర ఏ 2047 ప్రణాళికల అమలుపై ప్రత్యేక దృష్టి

- అన్ని రంగాల్లో 15 శాతం సగటు వృద్ధి సాధనకు చర్యలు
- టూరిజం హబ్‌గా జిల్లాను తీర్చిదిద్దేందుకు కసరత్తు
- కొత్త టూరిజం ప్యాకేజీ రూపకల్పనకు భాగస్వామ్య పక్షాలతో చర్చలు
- పారిశ్రామిక వృద్ధికి, ఉపాధి సృష్టికి వీలుకల్పించే ఎంఎస్ఎంఈ అభివృద్ధికీ చర్యలు
- సమష్టి భాగస్వామ్యంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దాం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

కొత్త సంవత్సరంలో నూతన ఒరవడితో నిర్మాణాత్మక అభివృద్ధికి చేసే కృషిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, సమష్టి భాగస్వామ్యంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.కలెక్టర్ లక్ష్మీశ సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ వీసీ హాల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా సమగ్రాభివృద్ధికి కొత్త సంవత్సరంలో చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం కీలక భాగస్వామ్యంతో బుడమేరు వరదల సమయంలో చేసిన కృషి మంచి ఫలితాలు ఇచ్చిందని.. సహాయ చర్యలతో పాటు ఆర్థిక సహాయ పంపిణీ వరకు బాధితులకు అండగా నిలవడంలో విజయవంతమయ్యామని పేర్కొన్నారు. ఇదేవిధంగా కొత్త సంవత్సరంలో సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని చేరుకునేందుకు టీమ్ ఎన్టీఆర్ కృషిచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశంతో రూపొందించిన స్వర్ణాంధ్ర ఏ 2047 ప్రణాళికల అమలుపై ప్రత్యేక దృష్టిపెడుతున్నామని, 15 శాతం సగటు వృద్ధికి ఇప్పటికే అధికారులను సన్నద్ధం చేసినట్లు వివరించారు. పారిశ్రామిక వృద్ధితో పాటు పెద్దఎత్తున ఉపాధి సృష్టికి వీలుకల్పించే ఎంఎస్ఎంఈ రంగం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సేవా రంగం వృద్ధిలో భాగంగా జిల్లాను టూరిజం హబ్‌గా మార్చేందుకు కృషిచేస్తున్నామని.. కొత్త టూరిజం ప్యాకేజీ రూపకల్పనకు భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. పర్యాటక గైడ్లు ఏర్పాటు వంటి ప్రయోగాత్మక కార్యాచరణకు సిద్ధమవు తున్నట్లు తెలిపారు. నవ రాజధాని అమరావతికి ముఖద్వారమైన విజయవాడను పరిశుభ్ర, హరిత, సమృద్ధి నగరంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు వివరించారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, ఎన్జీవోలు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ల ప్రతినిధులు తదితరుల సూచనలు, ఫీడ్‌బ్యాక్ తీసుకునేందుకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

### సంక్షేమం, అభివృద్ధికీ సమ ప్రాధాన్యం:

ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధికీ సమ ప్రాధాన్యమిస్తున్నామని.. కొత్త వత్సరంలోనూ ఇదే పంథా కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ పథకాల ప్రయోజనం తప్పక అందుతుందని స్పష్టం చేశారు. డబ్బు ఆదాతోపాటు ప్రతి ఒక్కరినీ పునరుత్పాదక ఇంధన వినియోగం దిశగా నడిపించేందుకు పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని కొత్త సంవత్సరంలో మరింత సమర్థవంతంగా అమలుచేసేందుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపే దిశగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ప్రతి జిల్లా అధికారినీ నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. అర్జీల పరిష్కారంలో ప్రజల సంతృప్తి ప్రధానమ పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధికి ఉపాధి కల్పనను అనుసంధానం చేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ద్వారా మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు కృషిచేస్తున్నామన్నారు. మీడియా నిర్మాణాత్మక సూచనలు చేస్తూ జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం అందించాలని కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.

# కడియం నుంచి రాష్ట్ర నలుమూలలకు సిద్ధమవుతున్న నూతన సంవత్సర పూల బొకేలు

ప్రజా భూమి ప్రతినిధి కడియం





నూతన సంవత్సరానికి శుభాకాంక్షలు తెలపడంలో పూల బొకేలు కీలకపాత్ర పోషిస్తాయి. పలు రకాల పువ్వులతో ఈ బొకేలు తయారు చేస్తుంటారు. అయితే పువ్వులకు ప్రసిద్ధి చెందిన తూర్పుగోదావరి జిల్లా కడియం మండల వ్యాప్తంగా తయారయ్యే ఈ బొకేలు రాష్ట్రం నలుమూలకు సరఫరా అవుతాయి. బుధవారం జరిగే ఈ నూతన సంవత్సర వేడుకలకు అవసరమైన బొకేలను సోమవారం నుంచి పెద్ద ఎత్తున తయారీ మొదలు పెట్టారు. కడియపులంక కేంద్రంగా తయారయ్యే ఈ బొకే లకు ఎక్కడలేని డిమాండ్ ఉంటుంది. కడియపులంకతో పాటు బుర్రిలంక, కడియం, కడియపుసావరం తదితర గ్రామాల్లో ఈ బొకేల తయారీ చేపడుతున్నారు. కడియపులంక అంతర్రాష్ట్ర పూల మార్కెట్లో పువ్వులు కొనుగోలు చేసి రాష్ట్ర నలుమూలకు బస్సులు,రైళ్ల ద్వారా సరఫరా చేస్తారు.అదే మాదిరిగా ఈ బొకేలను ఆర్డర్లపై తయారు చేస్తున్నారు. వందలాది మంది ఇప్పుడు ఈ బొకేల తయారీలో నిమగ్నమై ఉన్నారు. వంద రూపాయలు బొకే నుంచి ఆర్డర్ పై పదివేల రూపాయల విలువైన బొక్కలను కూడా ఇక్కడ తయారు చేస్తున్నారు.బెంగుళూరు, ఊటీ తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పూలను దిగుమతి చేసుకొని బొకేలు తయారు చేస్తున్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, గుంటూరు, కృష్ణా జిల్లాలతోపాటు ఉభయ గోదావరి జిల్లాలకు ఇక్కడ బొకేలు పెద్ద మొత్తంలో తీసుకెళ్లి రిటైల్ గా అమ్మకాలు సాగిస్తుం టారు.ఈ బొకేల తయారీలో ఇతర రాష్ట్రాలనుండి దిగుమతి చేసుకున్న జర్బరా,ఆర్కెడ్,స్నోన్ బాల్,గ్లాడ్, తార్నుషన్, రిషాంత్, డచ్చీ రోజెస్ వంటి ఖరీదైన పూలను వినియోగిస్తారు.

# అత్యంత ఘనంగా అల్లుమల్లు నారాయణ చక్రపాణి 104వ జయంతి వేడుక

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం మండలం భోగాపురం గ్రామం అల్లుమోలు నారాయణ చక్రపాణి 104 జయంతిని ఆయన కుమారుడు అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగాపురం గ్రామం అభివృద్ధికి పునాదులు వేసింది మా నాన్నని చెప్పుకోవడం నాకు గర్వంగా ఉందని అన్నారు.అప్పటి కాలంలో అనేక పదవులలో చేస్తూ, బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలుస్తూ ప్రజలందరికీ అనేక సేవలు అందించారు.అలాగే కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని, తాను నివసించే భోగాపురం గ్రామానికి వెళ్ళలేని సేవలు చేశారని ఆయన కుమారుడమని చెప్పుకోవడానికి మేము ఎంతో గర్వపడుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అల్లుమల్లు విజయ్ కుమార్, కర్రెడ్ల వీర్రాజు, తోట ప్రసాద్ సాంబొత్తుల చంద్ర ప్రసాద్ అల్లుమల్లు లక్ష్మణరావు, మురా కరుణ ,బ్రహ్మదీపు బుజ్జి , చనిబోయిన వీర్రాజు, గౌతూ అప్పారావు, ఊట కణేష్, గుర్రం పెద్ద తిరుపతి , బుల్లిపే జయరాజ్, పెదిరెడ్ల తాతీయులు, గోడత పెద్ద, మూర సూరిబాబు, భోగాపురం గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రేఖపల్లి పంచాయతీ పరిధిలోని భూ సమస్యలపై గ్రామ సభలో మెమోరాండం

ప్రజాభూమి, వి.ఆర్.పురం



రేఖపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పలుభూ సమస్యలపై స్థానిక గ్రామ పెద్దలు సోమవారం జరిగిన రెవెన్యూ గ్రామసభలో తాసిల్దార్ సరస్వతికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ రేఖపల్లి గ్రామంలో గతంలో భూమి లేని గిరిజనుల గురించి ప్రభుత్వం వారు పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చి కొంత మంది భూమి చూపించారు. కొంత మంది రైతులను భూమి చూపించలేదు, కావున పట్టా ఇచ్చిన ప్రతి రైతుకు భూమి చూపించాలని కోరారు. తాతల కాలంనుండి అసైన్డ్ భూములను వ్యవసాయం చేసికుంటున్న వారిని గుర్తించి అర్హతను బట్టి వారికి అసైన్మెంట్ పట్టాలు ఇవ్వాలని, పోడు వ్యవ సాయం చేసుకుంటుంన్న గిరిజనులకు పోడు భూముల పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలనీ, గతంలో ప్రభుత్వం వారు పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చారు, ఆయొక్క సర్వ నెంబర్లను రైతు పేరును వెట్ ల్యాండ్లో లెని వాటిని వెట్ ల్యాండ్లో ఎక్కించాలనీ అన్నారు. సుమారు 20 నుంచి 30 సంవత్సరాలుగ భూమిని నమ్ముకొని వ్యవ సాయం చేస్తున్న గిరిజనేతరులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలనీ, గత ప్రభుత్వ హయాంలో రేఖపల్లి గ్రామస్తుల భూములకు పోలవరం. నోటిఫికేషన్ ఇచ్చియున్నారు, ఆ యొక్క భూములకు పోలవరం ప్రాజెక్టు నష్ట పరిహారం ఇవ్వాలనీ కోరారు. అలాగే రేఖపల్లి గ్రామాన్ని యునిట్ గా తీసుకోని పోలవరం ముంపుగా గుర్తించి" ఆర్ అండ్ ఆర్ నష్ట పరి హారం ఇవ్వాలనీ, పట్టాదారు మరణించినచో వారి కుటంబ సభ్యులకు పట్టదారుని గా చెర్చి వారికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి సత్తిబాబు, చిక్కాల బాలు, రేఖపల్లి ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, బేతి నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ బేతి సరయ్య, వార్డు మెంబర్ కొల్లుబోయన కన్నంరాజులు, వార్డు సభ్యులు బేతి తిరుపతి రావు, కొల్లుబోయన రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల బాదుడు జగన్ దే...

## - విద్యుత్ చార్జీలు పెంచిన వారే నిరసనలు చేయడం విడ్డూరం..

## - రూరల్ లో 53 వేల సభ్యత్వాలతో జిల్లా ఫస్ట్.. కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"



ప్రజాభూమి,కాకినాడ రూరల్

జగన్ అవినీతి వలనే రాష్ట్రంలో విద్యుత్ భారాలు అని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. కో ఆర్డినేటర్, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి లు తమ శ్రేణులతో కలిసి

ఇంద్రపాలెం గ్రామంలో పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి కల్యాణ మండపంలో తెదేపా సభ్యత్వ నమోదు శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ..వైయస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ. 32,166 కోట్ల అదనపు భారం మోపారని అన్నారు.అప్పుడు పెంచిన చార్జీలే ఇప్పుడు అమలు అవుతున్నాయన్నారు.విద్యుత్ రంగం పై రూ. లక్ష 30వేల కోట్లకు పైగా భారాన్ని మోపిన మాజీ సీఎం జగన్ రెడ్డి వినయోగదారునిపై ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రతినెలా అదనపు వసూలు చేసారని వివరించారు. విద్యుత్ చార్జీలు పెంచిన వారే నిరసనలు చేయడం విడ్డురంగా ఉందని ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్యుత్ సంస్థలపై రూ. 49,596 కోట్లు అప్పులు పెరిగాయని, విద్యుత్ వినియోగదారులపై రూ. 32,166 కోట్ల అదనపు భారం పడిందన్నారు. జెన్కో విద్యుత్ ప్లాంట్ లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడానికి విజయ సాయి రెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గే ప్రధాన కారణమని అన్నారు.పెరిగిన విద్యుత్ ఛార్జీలకు అప్పట్లో రాష్ట్ర ప్రజలు మొత్తం రోడ్లపైకి వచ్చి నిరసన చేశారని ఇప్పుడు వైసీపీ నేతలు రాజకీయం చేసేందుకే నిరసనబాట పట్టారని అన్నారు. ప్రజలపై చంద్రబాబుతో అదనపు భారం మోపడం లేదన్నారు. జగన్ ఎన్ని డ్రామాలు ఆడినా, ఎన్ని నిరసనలు చేపట్టిన ప్రజల మద్దతు ఉండబోదని స్పష్టం చేశారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు నమ్మినందు వల్లే

నవంబర్ 26న నారా లోకేష్ చేపట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 53 వేల సభ్యత్వాలు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి నమోదు చేయించుకోవడం జరిగిందన్నారు. 40 వేలకు పైగా క్రొత్త సభ్యత్వాలు నమోదు అయ్యాయని,13వేల సభ్యత్వాలు రెన్యూవల్ చేయించుకున్నారని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చంద్రబాబు పాలన కొనసాగుతుందని, దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనన్ని సభ్యత్వాలు తెలుగుదేశం పార్టీ నమోదు చేసిందని అందుకు నిదర్శనమే రాష్ట్రంలో 90 లక్షలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.300 కోట్ల రోడ్డు పనులకు గుర్తింపు పూర్తి

## జగదాంబ అమ్మవారి రింగ్ రోడ్డుకు ముహూర్తం ఖరారు

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి




ఆంధ్ర తెలంగాణ సరిహద్దు భాగంలో ఉన్న జీలుగుమిల్లి మండలానికి స్వర్ణ యుగం ప్రారంభమైందని చెప్పవచ్చును. పునరు విభజన తరువాత జీలుగుమిల్లి మండలం నియోజక వర్గం అయ్యే పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా ఈ రోడ్లు పూర్తయితే జీలుగుమిల్లి మండలం దశతిరుగు నుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న 3 65 బీబీ రోడ్డుకు గుర్తింపు పనులు దగ్గర పడ్డాయని తెలుస్తుంది. ఇప్పటికే కాంట్రాక్టర్ ముహూర్తం ఖరారు చేసి ప్రభుత్వాలుకూ చెప్పినట్లు తెలియ వచ్చింది. జీలుగుమిల్లి సెంటర్లోని జగదాంబ అమ్మవారి ఆలయం చుట్టూ 70 అడుగులతో రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పూర్తయ్యాయి. ఒక ప్రక్కన బాధితులు నష్టపరిహారం కోసం అధికారుల చుట్టూ, రాజకీయ నాయకులు చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. పనులు మాత్రం వేగంగా జరుగుతున్నాయి. బికేం హైదరాబాద్ సంస్థ పనులను ఇప్పటికే ముమ్మరం చేసింది. జీలుగుమిల్లి నుండి పి అంకంపాలెం వరకు నాలుగు లైన్లు రోడ్డు, అటు తర్వాత డబల్ లైన్ రోడ్డు కు గుర్తింపులు పూర్తి కావునన్నాయి. జీలుగుమిల్లి నుండి పోలవరం వరకు ఈ రోడ్డు పూర్తయితే ఏజెన్సీ ప్రాంతంలో వ్యాపారంతో పాటు, పరిశ్రమలు వచ్చే అవకాశం పుష్కలంగా ఉంది. ఏది ఏమైనా జగదాంబ సెంటర్కు మహాదశ వచ్చినట్లు అవుతుంది. మండలంలోని పంచాయతీలు అభివృద్ధి వైపు అడుగులు పడనున్నాయి. అన్ని సజావుగా సాగి జీలుగుమిల్లి మండలం అభివృద్ధిలో ముందు ఉంటదని ఆశిద్దాం.

# బిజెపి మండల అధ్యక్షులుగా గుడ్ల రాంబాబు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



బిజెపి మండల అధ్యక్షులుగా తాటి ఆకుల గూడెం గ్రామానికి చెందిన గుడ్ల రాంబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ చెప్పారు. జీలుగుమిల్లి మండలం భారతీయ జనతా పార్టీ మండల సమావేశం రాష్ట్ర పార్టీ జిల్లా పార్టీ ఆదేశాల మేరకు నూతన అధ్యక్షులు ఎంపిక కొరకు జీలుగుమిల్లి మండలంలో గల 50 శాతం బూత్ ప్రెసిడెంట్లు అలాగే ప్రస్తుత మండల అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్ , జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ , మండల ఆర్వో బొరగం వెంకటలక్ష్మి క్రియాశీలక సభ్యులు పులగం వెంకట సుబ్బారెడ్డి , పైడిమర్ల కోటిరెడ్డి, నల్లమోతుల లక్ష్మణ్ తో సహా కలిసి ఏకగ్రీవంగా గుడ్ల రాంబాబు నీ నూతన మండల అధ్యక్షులుగా నియమించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి మండలంలోని బిజెపి క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రత్యేక రిఫరీగా ఇరప రామకృష్ణ.

ప్రజాభూమి,బుట్టాయిగూడెం



జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రత్యేక రిఫరి గా ఇరప రామకృష్ణ బాధ్యతలు నిర్వహించారు.జంగారెడ్డిగూడెం, శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న రామకృష్ణ స్థానిక పత్రికలతో మాట్లాడుతూ జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రత్యేక రిఫరీగా తనకు అవకాశం లభించిందని తెలిపారు. బుట్టాయగూడెం మండలం ముద్దప్పగూడెంకు చెందిన ఇరప రామకృష్ణ ఈనెల 27నుండి 30వరకు తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్ లో ప్రముఖ ఆధ్యాత్మిక సేవా సంస్థ ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో ఆంధ్రప్రదేశ్ తరుపున పాల్గొని, ప్రత్యేక రిఫరి విభాగంలో రిఫరి గా ఎంపికై, బాధ్యతలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రత్యేక రిఫరీగా అవకాశం దక్కించుకున్న రామకృష్ణను కళాశాల సిబ్బందితోపాటు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు అభినందించారు.

# సిబిఆర్ మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో జీలుగుమిల్లి మీడియా టీం విజయం

ప్రజా భూమి, జీలుగుమిల్లి



సీవీఆర్ మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో జీలుగుమిల్లి మీడియా టీం రాజానగరం టీం తో తలపడి చక్కటి ప్రదర్శనతో ఘన విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచే జీలుగుమిల్లి మీడియా టీం ఆటగాళ్లు అద్భుతమైన సమిష్టి కృషిని ప్రదర్శించారు. బ్యాటింగ్‌లో మోటివేటింగ్ ప్రదర్శనతో స్కోర్‌ను అధికంగా నిలబెట్టడమే కాకుండా, బౌలింగ్‌లో సైతం ప్రత్యర్థి జట్టును తక్కువ స్కోర్‌కే పరిమితం చేశారు. క్రీడా స్ఫూర్తితో కూడిన ఈ పోటీలో మీడియా టీం క్రమశిక్షణతో ఆడటమే విజయానికి ప్రధాన కారణమని చెప్పవచ్చు. మ్యాచ్ అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులు విజేతలను అభినందించారు. జట్టులోని ఆటగాళ్ల ప్రతిభకు అందరూ ప్రశంసలు కురిపించారు. ఈ విజయం జీలుగుమిల్లి మీడియా టీం ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచిందని క్రీడా వర్గాలు అభిప్రాయపడ్డాయి. మీడియా టీం కెప్టెన్ ఎం ప్రసాద్, వైస్ కెప్టెన్ రాఘవులు, కే సాయి, సిహెచ్ లక్ష్మణ్, కే రాము, లోకేష్, సిహెచ్ శ్రీను, కే రామాంజనేయులు, కే శివ, ఎస్ పవన్, ఎన్ లక్ష్మణ్ లు టోర్నమెంట్ లో పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలు చించిన వారిపై చర్యలు తీసుకోండి

## సిఐకి ఫిర్యాదు జేసిఎస్ కన్వీనర్ వినతి


ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు, క్రిస్మస్ సందర్భంగా పులివెందుల పట్టణంలో జెసిఎస్ కన్వీనర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. క్రిస్మస్ పండగ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు పూలంగళ్ళు,పాత బస్టాండు బోలె వార్డు దగ్గర ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కానీ ఈనెల 24,25 తేదీల్లో కొంతమంది వ్యక్తులు ఫ్లెక్సీలు చించి వేశారని సోమవారం సాయంత్రం పులివెందుల అర్బన్ సీఐ నరసింహు లు కు జేసిఎస్ కన్వీనర్ కిషోర్ వినతిపత్రం సమ ర్పించారు. ఫ్లెక్సీలు చించిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలి

ప్రజాభూమి, వేంపల్లె



రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని ఫిజియోథెరఫి డాక్టర్ యోగేశ్వర బాబు పేర్కొన్నారు. సోమవారం కడప రోడ్డులోని గురు ప్రసాద్ న్యూట్రిషన్ సెంటర్ మరియు ఖూన్ కా రిష్తా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 40 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ యోగేశ్వర బాబు, మదార్ షావల్లి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఒకరి ప్రాణాన్ని నిలబెట్టి వారి కుటుంబాలను ఆదుకున్న వారవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖూన్ కా రిష్టా చైర్మన్ తారిక్ అలీ, డా రాజారాం, సమీర్, నాయబ్, మహమ్మద్, ముస్తాక్ , రాహుల్, లోకేష్, నజీర్, ఆసీఫ్, మరియు కూన్ కా రిష్టా సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అమిత్ షాను పదవి నుండి బర్తరఫ్ చేయాలి

## సిపిఐ ఎంఎల్, సిపిఎం డిమాండ్.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని రాజ్యసభలో అవమానించిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను పదవి నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని సిపిఐ(ఎం. ఎల్)న్యూ డెమోక్రసీ, సిపిఎం పార్టీ లు డిమాండ్ చేశాయి.

వామపక్ష పార్టీలు న్యూ డెమోక్రసీ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలోసోమవారం బుట్టాయగూడెంలో ర్యాలీ నిర్వహించి, అమిత్ షా దిష్టిబొమ్మను దహన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు యు. భూషణం, తెల్లం రామకృష్ణ, తగరం బాబురావులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచయిత డాక్టర్. అంబేద్కర్ ను బిజెపి హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో అవహేళన చేయటం సరియైనది కాదని, పదేపదే అంబేద్కర్ అనేకంటే శ్రీరాముని తలుచు కుంటే స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని మాట్లా డటం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అవమానపరిచి మాట్లా డినట్టే అన్నారు. కనిపించని దేవుడు శ్రీరాముడు అయితే మాకు కనిపించిన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే దళితులు, ఆదివాసీలు, బీసీ, మైనారిటీలు చదువుకుంటున్నారని, ఆ రాజ్యాంగం వల్లనే ఓట్లు వేయగలుగుతున్నారని, ఎన్నికల ద్వారా చట్ట సభల్లోకి అడుగుపెడుతున్నారని అన్నారు భారత దేశానికి స్వాతంత్రం ఆగస్టు 15, 1947లో వచ్చిన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. ఆ రాజ్యాంగం వల్లనే ఇవ్వాళ భారతదేశం నడుస్తుం దని అన్నారు. అలాంటి ప్రజ్ఞాశాలి, మేధావి అంబేద్కర్ ని అవహేళన చేయడానికి తప్పుపట్టారు . బిజెపి ప్రభుత్వం అమిత్ షాను వెంటనే కేంద్ర హెూం శాఖ పదవి నుండి బర్తరఫ్ చేసి, పార్టీ సభ్యత్వం కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో పూర్ణ రాజు, రామిరెడ్డి, చంద్రు బుల్లెమ్మ, సోయం శ్రీనివాసరావు, కన్నా రెడ్డి, అర్జున్ రావు, గంగిరెడ్డి, పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ ను ఆగౌరవపర్చడం దుర్మార్గం

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన....

ప్రజాభూమి,బుట్టాయిగూడెం. (పోలవరం).



భారత రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్.అంబేద్కర్ ను అవమాన పరిచేలా మాట్లాడిన కేంద్ర హెూం శాఖామంత్రి అమిత్ షా ను అన్నిపదవుల నుండి తొలగించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. అమిత్ షా వ్యాఖ్యలలపై రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన నిరసనలో భాగంగా పోలవరంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రజా సంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టాయి. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్య దర్శి కారం భాస్కర్, మాల మహానాడు రాష్ట్ర కార్య దర్శి సొబ్బన మోహన్‌లు మాట్లాడుతూ పార్లమెంట్ సభలో డా బి ఆర్ అంబేద్కర్ ను అవహేళన చేస్తూ సభలో మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ ను ప్రపంచ దేశాలు ఆదర్శంగా చూస్తుంటే ఈ దేశంలోనే రాజ్యాంగంద్వారా పదవులు అన ుభవిస్తూ ఆగౌరవపర్చడం ఎంతవరకు సమంజ సమని అన్నారు. పార్లమెంట్ సభల్లో అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖా మంత్రి అమిత్ షా పై ఇప్పటివరకు మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోక పోవడం బాధాకరం అన్నారు.భారత రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని అమలు చేసేలా బీజేపీ ప్రయత్నం చేస్తుందని విమర్శలు చేశారు. అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడని అన్నారు. డాక్టర బి. ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కు, జాతి ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో కలసి వచ్చే ప్రజాసంఘాలతో మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మడివి చలపతిరావు, ప్రజాసంఘాల నాయకులు మిడియం పండు దొర,కుంజం నాగబాబు, కాకి బాలరాజు,ఈర్నాల జాన్,దోర్నాల గంగాధర్,మడకం వీరస్వామి,బొల్లెంపల్లి యెషయా,కాకి రాజు,కావల సురేష్,కుక్కల రాంబాబు పొలమటి శ్రీను, పెంటపాటి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి:సిపిఐ మండల సమితి డిమాండ్

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించిన బిజెపి కేంద్రమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బుట్టాయ గూడెం మండల సమితి డిమాండ్ చేసింది. మండలం లోని రేగులకుంటలో జాతీయ పార్టీ పిలుపు మేరకు సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కన్వీనర్ చోడెం దుర్గ మాట్లాడుతూ భారతదేశంలో బడుగు, బలహీన వర్గాలు ఇతర వర్గాల ప్రజలు ధైర్యంగా బ్రతకగలుగుతున్నారంటే దానికి కారణం బాబా సాహెబ్ అంబేద్కర్ అని, కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్లో ఉండడానికి గల కారణమే అంబేద్కర్ అని అలాంటి మహనీయుని అవమానపరచడంపై ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం రాయకపోతే ఈ బీజేపీ పార్టీకి ఓట్లు అడిగే హక్కు ఎవరు ఇచ్చారో చెప్పాలని, గెలిచి పదవులు అనుభవించే స్వేచ్ఛను ప్రజాస్వా మ్యంలో ఎవరు కల్పించారో ఒక్కసారి గుర్తు తెచ్చుకో వాలని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని భవిష్యత్తులో భారతదేశం మొత్తం బిజెపి పార్టీని గద్దె దించేందుకు పనిచేయాల్సిన అవసరం ప్రతి యువతకు, ప్రతి కార్మికునికి, ప్రతి శ్రామికునికి, ప్రతి బడుగు, బలహీన వర్గాల వారికి ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు బేతి కిషోర్, బుద్ధుల ముత్యాలమ్మ, తాతి నాగరత్నం, బక్క నాగమణి, తామ నాగమణి, కురసం గంగాదేవి, తెల్లం రామారావు, తదితరులు పాల్గొన్నారు

# సుద్దనీరుతో ఇక్కట్లుపడుతున్న కోయనాగంపాలెంకు రక్షిత తాగునీరు ఇవ్వాలి

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం భాస్కర్ డిమాండ్ ...

ప్రజాభూమి, బుట్టాయగూడెం. (పోలవరం).



సుద్దనీరుతో ఇక్కట్లుపడుతున్న, కోయనాగం పాలెం గ్రామానికి తక్షణమే సురక్షిత తాగునీరు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం లోని కోయనాగంపాలెం గ్రామంలోని ప్రజలతో మంచి నీటి ట్యాంక్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ గత ఆరేళ్లుగా కోయనాగం పాలెంలో ప్రజల తాగునీటిలో సుద్ద వస్తుందని, ఆ నీటినే త్రాగి ప్రజలు అనారోగ్యపాలయ్యారని అన్నారు.గ్రామ ప్రజలకు కనీసం స్వచ్ఛమైన త్రాగునీరు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని విమర్శించారు. సుద్ద నీరు త్రాగిన గ్రామస్తులకు కీళ్ల వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామంకు వచ్చినా సమస్యలు పరిష్కారం చేయడం లేదన్నారు.సుద్ద నీరు వస్తున్న నీటిని పరీక్షలు జరిపి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. గ్రామంలో వేరే చోట బోర్, మోటార్ వెయ్యాలని డిమాండ్ చేశారు. సుద్ద నీటితో ఇంట్లోని వంట సామాగ్రి, బట్టలు పాడైపోతున్నాయన్నారు.మంచి నీటికోసం దొండపూడి, తదితర దూర ప్రాంతాలకు వెళ్లి, తాగునీటిని కొనుక్కోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే గ్రామానికి సురక్షిత మంచినీరు అందించాలని లేని పక్షంలో గ్రామస్తులతో ఆందోళన చెప్పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మడివి చలపతిరావు, మిడియం పండు, మడివి రాంబాబు, సవలం జయలక్ష్మి, మిడియం గంగరాజు, సవలం అమ్మాజీ, సవలం దుర్గ, అర్జునమ్మ, మడకం నాగేశ్వరావు, రాజు, వీరాయమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 31 రాత్రి గొడవలు జరిగితే కేసు నమోదు చేస్తాం: సి ఐ బి వెంకటేశ్వరరావు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



నూతన సంవత్సరం పురస్కరించుకొని గొడవలు నిర్వహిస్తే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని సీఐ బి వెంకటేశ్వరరావు అన్నారు.

జీలుగుమిల్లి సర్కిల్ పరిధిలోనీ మండలాలు టీ నర్సాపురం బుట్టాయిగూడెం మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. వెంకటేశ్వరరావు ఎస్సై పి నవీన్ కుమార్ తెలిపారు. నూతన సంవత్సరం వేడుకలకు సంబంధించి పోలీసుశాఖ పలు సూచనలు చేసింది. 31న రాత్రి బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై వేడుకలు నిర్వహించరాదని ఆరోజు రాత్రి పోలీసు బృందాలు నిరంతరం గస్తీ తిరుగుతూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ప్రమాదాలు జరగకుండా వాహనాలు తనిఖీ చేయనున్నట్లు పేర్కొన్నారు. 31వ తేది అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ప్రజలు ఎవరు రహదారులపై తిరగొద్దు. జిల్లావ్యాప్తంగా ప్రతి కూడలి వద్ద పోలీసు బృందాలు ఉంటాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.బహిరంగ ప్రదేశాల్లో పార్టీలు, కేకులు కోయడం, బాణసంచా పేల్చడం నిషేధం.డీజే, లౌడ్ స్పీకర్లు ఉపయోగించి ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా నృత్యాలు చేయకూడదు. మద్యం దుకాణాలు, బార్లు ప్రభుత్వం నిర్ణయించిన సమయం వరకు మాత్రమే నిర్వహించాలి. హెూటళ్లు, రెస్టారెంట్లలో జరిగే ప్రత్యేక కార్యక్రమాలకు ఎటువంటి అనుమతి లేదు. వేడుకల సందర్భంగా అశ్లీల నృత్యాలు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. పోలీసు వారు రాత్రి సమయంలో ముఖ్యమైన అన్ని రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించెదరు కాబట్టి సదరు విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని తెలిపారు.

# నేటి రాత్రి పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుంది

## ప్రజలు చట్ట నిబంధనలు పాటించాలి

## - సీఐ దస్తగిరి

ప్రజా భూమి ముద్దనూరు



నేటి రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు మండలంలో పోలీస్ శాఖ అమల్లో ఉంటుందని ప్రజలు నిబంధనలు పాటించాలని, సీఐ దస్తగిరి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా, డివిజన్ అధికారుల ఆదేశానుసారం మండలంలో పోలీస్30 యాక్ట్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ప్రతి రహదారి కూడళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్, స్పీడు లేజర్ గన్ ద్వారా వాహనాల తనిఖీ కొత్త సంవత్సరం సెలబ్రేషన్ పేరుతో రహదారులు కేకులు కోయడం, బాణాసంచా పెంచడం ట్రాఫిక్ జామ్ చేయడం పర్మిషన్ లేకుండా డీజిల్ ఏర్పాటు చేసుకోవడం మహిళల శు భాకాంక్షలు పేరుతో అసభ్యకరంగా ప్రవర్తించడం, ఎవరైనా చట్ట నిబంధనలు అధిక్రమించి ప్రవర్తిస్తే మేము ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ద్వారా తెలుస్తుందని, నిబంధనలు అతిక్రమించి ప్రవర్తించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# సైకిలెక్కిన తొండంగి మండలాధ్యక్షుడు
## యనమల సమక్షంలో టీడీపీలో చేరిక

ప్రజాభూమి తుని



ప్రభుత్వ విఫ్ యనమల దివ్య సుపరిపాలనకు విపక్షం నేతలు సైతం ఔరా అంటున్నారు. రాజకీయ వివక్షత చూపకుండా అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో అన్ని గ్రామాలకు సమ న్యాయం చేకూరుస్తున్న యనమల దివ్య తండ్రికి తగ్గ తనయురాలుగా అనతి కాలంలోనే నియోజకవర్గంలో బెస్ట్ ఎమ్మెల్యే అనిపించుకుంటున్నారు. అందుచేతనే ఆమె నాయకత్వంలో పని చేయాలని ముందు కు వస్తున్న నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా తొండంగి మండలాధ్యక్షుడు సువర్ణ లత తెలుగు దేశం పార్టీలో చేరారు. ఇందులో భాగంగా తొండంగి ఎంపీపీ స్వర్ణలత ,విజయబాబు తన అనుచరులతో పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. విజయబాబుతో పాటు కోదాడ గ్రామానికి చెందిన వైకాపా నేతలు సువర్ణలత,బూర్తి తాతాజీ,దడాల రత్నం,కచ్చేరి,బుద్ధా రామకృష్ణ, నక్కా దారకొండ,దాకే పోలయ్య దడాల నాని బాబు రవికుమార్,తాటిపాక అనిల్, సునీల్, తదితరులను పార్టీలోకి ఆహ్వానించిన యనమల పసుపు కండువాలు కప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యనమల రాజేష్, కొయ్య శ్రీను,చొక్కా అప్పారావు, కొయ్యా కేశవ్ కాలిబోయిన చంద్రరావు, అంగులూరి సుధాకర్ సోమాల ప్రసాద్,బూర్తి కృష్ణ, సింహాచలం ,ఏరియా,పులుగు రమణపక్కుర్తి నూకరాజు, యనమల బాల గోవిందు కుమ్మరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఎఫ్ఐ జిల్లానూతన అధ్యక్ష, కార్యదర్శిలు గా శ్రీకాంత్, ఎం. గంగా సూరిబాబు ఎన్నిక.

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా 29వ జిల్లా మహాసభల్లో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కమిటీ 20మందితో ఎన్నికయ్యారు అని రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ 29వ జిల్లా మహాసభల్లో 9 తీర్మానాలను ఆమోదించడం జరిగింది. విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ , కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నిధులు కేటాయించి ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు నిధులు కేటాయించి, ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని, ఎయిడెడ్ కళాశాలకు ఎయిడ్ కొనసాగించాలని, విద్యార్థినులపై అత్యాచారాలను, దాడులను అరికట్టాలని, పెండింగ్ లో ఉన్న విద్యార్థిని అసద్విని బకాయాలను విడుదల చేయాలని, ఈ సంవత్సరం నుండే అందరికీ ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్ షిప్ ఇవ్వాలని, విద్యార్థి సంఘాలకు విద్యాసంస్థల్లో ఎన్నికల నిర్వహించాలని, రాష్ట్రంలో జిల్లాలో కొత్త యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలని తీర్మానాలు 29వ జిల్లా మహాసభ ఆమోదించడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులుగా వరహాలు,వాసు,సాయిత్, జిల్లా సహాయ కార్యదర్శులుగా మణికంఠ, చిన్ని, సిద్దు, సంజాయి కమిటీ సభ్యులుగా వంశి, లోవరాజు, వడ్డీ కాసులు, నాని, అరుణ్, లలిత, గోపాల్ కృష్ణ, జయరాం,విపిన్ కుమార్, సంతోష్, అమృత ఎన్నికయ్యారు.నూతన కమిటీ జిల్లా లో ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణ కై రాజీలేని పోరాటం చేస్తామని అన్నారు

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన మల్లవరం నీటి సంఘం అధ్యక్షులు సత్యం శ్యాం సుందర్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం మల్లవరం బోపాల్ రాజ్ చెరువు నీటి సంఘం అధ్యక్షులుగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి స్వర్గీయ సత్యం సుభాష్ చంద్రబోస్ పెద్ద కుమారుడు సత్యం శ్యాంసుందర్ ఎన్నికయ్యారు. సోమవారం చెరువు నీటి సంఘం కమిటీ అంతా కలిసి జగ్గంపేట శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపఅధ్యక్షులు తిరుమల తిరుపతి పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. రైతులకు సకాలంలో నీరు అందే విధంగా పనిచేసే పేరు తెచ్చుకోవాలని నెహ్రూ కోరారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘ ఉపాధ్యక్షులు గంటా వీరబాబు , సభ్యులు కరణం గోవింద్ , ఆది వీరబాబు , బుదిరెడ్డి వెంకటస్వామి , పడాల కాత్రాజు, తెలుగుదేశం పార్టీ ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ యిడుదల అర్జునరావు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్రెపల్లి శ్రీను ఉపసర్పంచ్ లంక శ్రీను, టిడిపి యువ నాయకులు సత్యం రాజా, మాజీ ఎంపీటీసీ సిరందాసు రాజు,జనసేన పార్టీ అధ్యక్షులు జీవీ నాయుడు తదితరులు పాల్గొన్నారు..

# యనమల నివాసంలో అడ్వాన్స్ న్యూ ఇయర్ సెలబ్రేషన్స్
## ప్రజా బాంధవుడికి బెస్ట్ విషెష్

ప్రజాభూమి తుని

అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ బేషైన సుపరిపాలన అందిస్తున్న తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ప్రజా బాంధవుడుగా నిలుస్తున్నారు. 2025నూతనసంవత్సరం ఆరంభానికి మరో రోజే మిగిలిఉన్నందున ఇప్పటినుంచే ప్రజా సంఘాలు తేటగుంట క్యాంప్ కార్యాలయానికి పోటెత్తుతున్నారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ గ్రాండ్ గా జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇవాళ మాజీ కౌన్సిలర్ సిద్ధాంతపు సత్తిబాబు ఆధ్వర్యంలో అడ్వాన్స్ న్యూఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ట్రాక్టర్ల సంఘం ప్రతినిధులు గ్రామాలతో యనమలను సత్కరించారు. అనంతరం అభిమానుల ఆనందోత్సవాల మధ్య అట్టహాసంగా కేక్ కట్ చేసిన యనమల, సీనియర్ నాయకులు చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్,బైరవర్జుల చందు,సిద్ధాంతపు సత్తిబాబు అంగుళూరి సుధాకర్లక తినిపించారు. ఈకార్యక్రమంలో పసల రాజు,యన్నా సూర్య నారాయణ,యాళ్ల రాంబాబు,యండపల్లి నాగేశ్వర్రావు, తూము వెంకట సూరి,మాసా కొండబాబు,పులి నాగు,బర్రేనాగసత్యనారాయణ,తెరిపల్లి శివ,గంటిపల్లి మానయ్య,తాడి అప్పారావు,కూంద్రపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు






# ప్రైవేట్ భాగస్వామ్యంతో లోవకు పర్యాటక సొగసులు

## టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల

ప్రజా భూమి తుని





ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో లోవ దేవస్థానంను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. తలుపులమ్మ దేవస్థానం దిగువన సువిశాల ప్రాంగణంలో ప్రైవేటు సంస్థ నిర్మించిన ఎస్ ఎస్ఎల్ఆర్ కాటేజ్ , ఫంక్షన్ హాలును నిర్మించింది. లోవకు వచ్చే భక్తులకు అన్ని వసతులు ఇందులో సమకూర్చారు. ఇవాళ ఎస్ ఎల్ ఆర్ ఫంక్షన్ హాలు ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ముఖ్యఅతిథిగా పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అతిథిగా మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు విచ్చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి సత్యనారాయణ, మల్ల గణేష్, గాడి రాజబాబు, కొయ్యా శ్రీను, అంకంరెడ్డి నానబ్బాయి,లోవ చైర్మెన్ గొర్లి అచ్చియ్య నాయుడు,అంకంరెడ్డి రమేష్, బైరవర్జుల రామచంద్ర ˇమూర్తి, పోలిశెట్టి రామలింగేశ్వర రావు, పెంటకోట భాస్కర సత్యనారాయణ, రామచంద్ర రాజు, దంతులూరి శ్రీనివాసరాజు, దంతులూరి శ్రీనివాసరాజు, పి.తాతబాబు, కొయ్యాకేశవ్, కొయ్యా సూరి బాబు, మంతిన గంగాధర్, వంగలపూడి నాగేశ్వరరావు, యాదాల లోవ కృష్ణ,తమరాన సత్యనారాయణ,మేకా రామ్మూర్తి,చిటికెల శ్రీనివాసరావు, అరిగెల నర్సింహమూర్తి పాల్గొన్నారు

# మండలంలో రోడ్ల నిర్మాణానికి నిధులను మంజూరు చేయించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ




ప్రజా భూమి ప్రతిపాడు

ప్రత్తిపాడు మండలంలో వివిధ గ్రామాలకు చెందిన రహదారులు పూర్తిగా ధ్వంసం కావడంతో నియోజక వర్గ శాసనసభ్యురాలు దెబ్బతిన్న రోడ్ల పునఃనిర్మాణంపై దృష్టి సారించారు. దెబ్బ తిన్న రోడ్లు నిర్మాణములకు అవసరమైన నిధులను మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే సత్య ప్రభ సఫలీ కృతమవుతున్నారు. మండలంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు నిర్మాణమునకు అవసరమైన నాలుగు కోట్ల రూపాయలను సోమవారం ఆమె మంజూరు చేయించారు. ఉత్తర కంచి నుండి పెద్దిపాలెం వరకు సి.సి రోడ్ (2.10 కి మీ ) నిర్మాణంకు 1 కోటీ 50 లక్షల రూపాయలు, పెద్దిపాలెం నుండి ఈ గోకవరం వరకు సీసీ రోడ్డు (0.90 కి మీ ) బీటీ రోడ్ (1.50 కిమీ ) నిర్మాణాలకు 1 కోటి 30 లక్షల రూపాయలు, ఈ గోకవరం, వేములపాలెం నుండి రౌతుపాలెం వరకు బీటీ రోడ్డు (1 కి మి ) నిర్మాణమునకు 40 లక్షల రూపాయలు, లంపక లోవ ఆర్ అండ్ బి నుండి రాయవరం వరకు బీటీ రోడ్డు (2.50 కి మీ ) నిర్మాణమునకు 80 లక్షలు రూపాయలు మంజూరు అయినట్లుగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ త్వరలోనే రోడ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు . ఈ నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే సత్య ప్రభకు ఆయా గ్రామ పంచాయతీ ల సర్పంచ్ లు ప్రజలు ఆమెకి కృతజ్ఞతలు తెలిపారు. అంతే గాక ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేసారు




దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోని మా రోడ్లను ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే పునర్నిర్మాణం చేయడం చాలా సంతోషం.. మా రహదారి నిర్మాణమునకు అవసరమైన నిధులను మంజూరు చేయించిన గౌరవ శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభకి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను..



ఇళ్ళ అప్పారావు.. ఉత్తరకంచి.. సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్

రోడ్ల నిర్మాణంలో గత ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే గ్రామాల దశ మారుతుంది.. గ్రామాల్లో రోడ్ల నిర్మాణం వేగం పుంజుకుంది. ఎప్పటినుండో సమస్యగా ఉన్న మా రోడ్డు నిర్మాణమునకు అవసరమైన నిధులను మంజూరు చేయించడంలో విజయవంతమైన ఎమ్మెల్యే వరపుల సత్యప్రభకి మా గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు..



లొండ లోవరాజు... వేములపాలెం రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి.

# పీజీఆర్ఎస్ కు 286 అర్జీలు..
## శాశ్వతమైన పరిష్కారాలు నాణ్యమైన రీతిలో అధికారులు ప్రజలకు చూపాలి.
## కాకినాడ కలెక్టర్ సన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు తగిన పరిష్కారాలు అందివ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణబీ కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కేవీ.రామలక్ష్మి, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం–286 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో పురస్కారించాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి, అర్జీదారునికి సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారం ప్రగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు.

# తాసిల్దార్ కార్యాలయం వద్ద జీడి పిక్కలు కార్మికుల బైఠాయింపు
## పోలీసులు కార్మికుల మధ్య వాగ్వివాదం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం మండలంలోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీని యాజమాన్యం 45 రోజుల క్రితం అర్ధాంతరంగా మూసివేసి కార్మికులను రోడ్డున పడేసిన నేపథ్యంలో కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో అనేక విధాల ఆందోళన నిర్వహిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని గేటు ముందు బైఠాయించి తాసిల్దార్ ఆర్ వి వెంకటేశ్వరరావు తో సహా సిబ్బందిని కార్యాలయంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. అధికారులు పోలీసులకు సమాచారం



అందించడంతో ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని అధికారులకు దారి ఇవ్వాలని కార్మికులతో వాగ్వివాదానికి దిగారు. అయినా కార్మికులు కాతర్ చేయకపోవడంతో రొంగల ఈశ్వరరావు తో సహా పలువురు కార్మికులను పక్కకు లాగే ప్రయత్నం చేశారు. ఎట్టకేలకు తాసిల్దార్ వెంకటేశ్వరరావు జోనల్ కార్మిక శాఖ అధికారిణి రాణి దృష్టికి సమస్యను ఫోను ద్వారా తీసుకొచ్చారు. జే ఎల్ ఓ ఈ నెల 6 వ తేదీన ఫ్యాక్టరీ యాజమాన్యానికి కార్మికులకు మధ్య చర్చలు జరిపి కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు కొంత శాంతించి ఆరో తేదీన సమావేశం జరిపి తమకు న్యాయం చేయకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనకు అంగన్వాడీ కార్యకర్తల సంఘం సెక్టార్ అధ్యక్షులు కాకరపల్లి సునీత మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, కార్మిక నాయకులు ఏ వీరబాబు కె చక్రధర్ గోవింద్ ధర్మాజీ లోవరాజు అన్నపూర్ణ వరలక్ష్మి సత్య చంటి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళ కార్మికులు ఉన్నారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన,అమిత్ షా ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి
## - కర్నాకుల డిమాండ్

ప్రజా భూమి జగ్గంపేట

పార్లమెంట్లో రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని, డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట శివారు, రంగవల్లి నగర్ లో నిరసన ధర్నా ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ ,అంబేద్కర్ అంటూ అనడం ఫ్యాషన్ అయిపోయింది అదేదో దేవుని స్మరించుకుంటే స్వర్గానికి వెళ్తారు అంటూ..... అంబేద్కర్ ని కించపరుస్తూ, అవమానకరంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని బిజెపి అధికారం చేపట్టినప్పటి నుండి రాజ్యాంగం పట్ల వారికి ఉన్న విషాన్ని వెళ్లకకుతున్నారన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను ఖండించవలసిన ప్రధాని మోడీ సమర్థించడమే దీనికి ఉదాహరణ అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుధర్మాన్ని తీసుకురావాలనే కుట్రలతో బి.జె.పి వ్యవహరిస్తుందన్నారు. మతాన్ని, దేవుళ్లను అడ్డుపెట్టుకుని ఇప్పటికే దేశాన్ని కార్పొరేట్ శక్తుల చేతులకు అప్పగించారని, ప్రజలను పక్కదోవ పట్టించడానికీ, ప్రజల మధ్య విభేదాలు




పెంచడానికి బిజెపి నాయకులకు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. అమిత్ షా అంటున్నా స్వర్గం ఏమోగానీ, బిజెపి ప్రభుత్వం నరకం చూపిస్తుంది అన్నారు. నేరచరిత్ర ఉన్న మీకు ప్రపంచ మేధావి అత్యున్నత విద్యావంతుడైన, ఈ దేశ దశ, దిశ నిర్దేశించిన అంబేద్కర్ పై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు. తక్షణమే అమిత్ షా ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని, దేశ ప్రజలకు ఆయన క్షమాపణలు చెప్పాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మా పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ డివిజన్ నాయకులు డిసెట్ సురేష్, కొండెపూడి మంగమ్మా, కరుణ, రామారావు తదితరులు నాయకత్వం వహించారు.

# ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ చేతుల మీదుగా క్లాప్ కొట్టి రాము ప్రొడక్షన్ నిర్మాణంలో ప్రొడక్షన్ నెం1 షూటింగ్ ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు నందు టోల్ ప్లాజా దగ్గర రాము ప్రొడక్షన్స్ నిర్మాణంలో ప్రొడక్షన్ నెం1 తో సినిమా షూటింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ విచ్చేసి క్లాప్ కొట్టి సినిమా బృందానికి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా మూవీ సభ్యులతో మాట్లాడుతూ తను షూటింగ్కి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ పరిసరి ప్రాంతాల్లో ఎలాంటి షూటింగ్లు మరెన్నో జరగాలని ఆయన మాటలు ద్వారా తెలియజేశారు. ఈ షూటింగ్లో శ్రీరామ్ నిమ్మల, హర్షిత ప్రధాన పాత్రలు పోషించగా, రాజ్ బోను దర్శకులుగా పరిచయం అవుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాతగా రాము, సంగీతం రిషి,



సాహిత్యం భాస్కరభట్ల, రాకెందు మౌళి మరియు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

# బాల్యవివాహాలు జరిపించుట వాటిని ప్రోత్సహించుట చట్టరీత్యా నేరం



## తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం

బాల్యవివాహం జరిపించుట, వాటిని ప్రోత్సహించుట చట్ట రీత్యా నేరమని, ఇందుకు సంబంధించి భాగస్వామ్యం అయ్యే వ్యక్తుల పై కేసులు నమోదు చెయ్యడం జరుగుతుందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.రాజానగరం మండలం కొ త్తతుంగపాడు గ్రామంలో బాల్యవివాహం జరిగిన ఘటనపై జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ నేపధ్యంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజ్ కుమార్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసిన సందర్భంలో గ్రామానికి చెందిన యువకుడు(27) అదే గ్రామానికి చెందిన మైనర్ బాలిక తో వివాహం జరిగిందని విషయంలో విచారణ లో నిర్ధారణ చేసుకోవడం జరిగింది. కొత్త తుంగపాడు బాల్య వివాహాల కేసు పై ఎఫ్ఐఆర్: Cr.No-199/2024 U/s 9,10,11(1) ఆఫ్ బాల్య వివాహ నిషేధ చట్టం-2006 ను అనుసరించి డిసెంబర్ 28 న రంగంపేట పోలీస్ స్టేషన్ కేసు నమోదు చెయ్యడం జరిగిందనీ జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజ్ కుమార్ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టడం జరిగిందన్నారు

# అమిత్ షాను బర్తరఫ్ చేయాలని మానవహారం

ప్రజాభూమి, వి.ఆర్.పురం



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హౌంమంత్రి అమిత్‌షాను వెంటనే క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని కోరుతూ మండల సిపిఎం ఆధ్వర్యంలో రేఖపల్లి జంక్షన్ వద్ద సోమవారం మానవహారం నిర్వహించి, అక్కడ నుండి ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం దగ్గరకు వెళ్లి అంబేద్కర్ విగ్రహనికి పూలమాలవేసి నీనాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మండల కార్యవర్గ సభ్యులు సోయం. చిన్నబాబు, మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అహంకారపూరిత, అవమానకరంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మోడీకి చంద్రబాబు, నితీష్‌తో దోస్తి ఉన్నప్పటికీ ఆయన వైఖరిలో ఎలాంటి మార్పు రావడం లేదన్నారు. మత విద్వేషాలు, శాంతి భద్రతల విషయంలో ఏమార్పు కన్పించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో. ఎంపీపీ కారం లక్ష్మి, సిపిఎం మండల నాయకులు పంకు. సత్తిబాబు, పోడియం. శ్రీరామ్ మూర్తి, వడ్లది రమేష్, ప్రజా ప్రతినిధులు పూనెం సరోజినీ, వెట్టి.లక్ష్మి, సవలం.మారయ్య, రమేష్, కారం సుందరయ్య, సీరపు. తాతబాబు, కే సత్యనారాయణ, జి లక్ష్మణరావు, ముసిరి సత్యనారాయణ, వీర్ల. నాగేశ్వరావు, వేటగాని సూరి, వేటగాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం అభినందనీయం!

## ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్.



ప్రజాభూమి, రామచంద్రపురం.

పేద విద్యార్థుల పట్ల దాతలు అందజేస్తున్న సహాయ ~ ~ ~ ~ అ భి నం ద నీ య ం వ ం ని అ భి నం ద నీ య ం వ ం ని కాజులూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ ఎస్ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు సోమవారం కళాశాల లైబ్రియన్ అధ్యాపకుడి మిత్రుడు హైదరాబాదుకు చెందిన జామి రామకృష్ణ కళాశాలలో ప్రతిభ చూపుతున్న 9 మంది విద్యార్థులకు రూ.14వేల రూపాయల ప్రోత్సాహక బహుమతులు అందించారు.ఎంపీసీ నుండికె. దేవిహాసిని, జక్కే దివ్య, ఎం. రామభవాని, వై. సత్యేశ్వర్, బై పి సి నుండి టి. భవాని, యు. అక్షయ, సి.ఇ.సి నుండి జి. సత్యనాగశ్రీవి. అలేఖ్య హెచ్. ఈ. సి నుండి ఎల్.లక్ష్మి లకు ప్రిన్సిపాల్ ఎస్.ఎస్. శ్రీనివాస్ ఈ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఆఫీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.ఈసందర్భంగా దాత రామకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమిత్ షాన్ భర్త్ రఫ్ చేయాలి -వామపక్షాలు ఆందోళన!

ప్రజాభూమి, రామచంద్రపురం.



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను బర్త్ రఫ్ చేయాలని- దేశ వ్యాప్త నిరసనలో భాగంగా రామచంద్రపురంలో వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. మేరకుసోమవారం రామచంద్రపురం స్థానిక పాత బస్టాండ్ వద్ద ప్రపంచ మేధావి, పీడిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను పదవి నుంచి తొలగించాలని దేశ వ్యాప్త నిరసనలో భాగంగా రామచంద్రపురం లో పాత బస్టాండ్ వద్ద సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. రామచంద్రపురం సిపిఎం నాయకులు బలరాం, సిపిఐ నాయకులు పి.రాము, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు బి .సిద్దు, వెంటపల్లి భీమశంకరం తదితరులు మాట్లాడుతూ దేశంలో ప్రజలంతా స్వేచ్ఛ, సమానత్వంతో బతకడానికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారని. అనేక ప్రభుత్వ రంగాలు అభివృద్ధికి అంబేద్కర్ కృషి కారణమని అన్నారు..కేంద్ర క్యాబినెట్ నుండి బర్త్ రఫ్ చేయాలని, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమిత్ షా పై చర్యలు తీసుకునే వరకు నిరసనలు దేశ వ్యాప్తంగా జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు అంబటి కృష్ణ, సి.హెచ్.రాజారెడ్డి, రామచంద్రపురం డివిజన్ దళిత సంఘ నాయకులు వెంటపల్లి రామకృష్ణ, గుబ్బల శ్రీను, కార్మికుల నాయకులు బాబ్జి,కోట రమేష్, ఎన్.మాధవ పాల్గొన్నారు.

# భారతీయ కాపు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షురాలుగా ముప్పన రత్నం



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం జనసేన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాలు క్రియాశీల సభ్యత్వం మరణించిన వాళ్ళకి 5 లక్షలు పండు ఇస్తున్నందుకు ఏ ప్రభుత్వంలోని లేదు ఇటువంటి ఆప్షన్ పవన్ కళ్యాణ్ ఆదేశాలు మాట తప్పకుండా ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుంది.చనిపోయిన కుటుంబానికి 5 లక్షల చెక్కు అందించడం చాలా గర్వపడే విషయం పిఠాపురం నియోజవర్గం టౌన్ వీర మహిళలుగా జనసేన పార్టీ గౌరవంగా చెప్పుకోవటానికి ఉపముఖ్యమంత్రి వర్యులు అలాగే ఎమ్మెల్యేగా ఎన్నో రాజకీయాలు చూసాము.జనసేన పవన్ కళ్యాణ్ ఆదేశాలు ప్రకారం జరుగుతాయి చాలా గర్వంగా ఉంది.తలెత్తుకొని చెప్పుకునేలా ఉంది నియోజవర్గం జనసేన వీర

# నూతన సంవత్సర వేడుకలకు బొకేలు తీసుకురావద్దు!



## మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాభూమి ,రామచంద్రపురం

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తనను కలిసేందుకు వచ్చే ప్రతి ఒక్కరూ బొకేలు, గజమాలలు, దుశ్శాలువాలు తీసుకురావద్దని మంత్రి వాసంశెట్టి సుభాష్ కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు వాటికి పెట్టే ఖర్చుతో మొక్కలు, పూల కుండీలు, పండ్లు మొక్కలు,పుస్తకాలు, పెనులు అందించాలని సూచించారు. తనకు శుభాకాంక్షలు చాలు అని ఈసంధర్భంగా పేర్కొన్నారు. ఈ విషయాన్ని కూటమి శ్రేణులు , నేతలు, ప్రజా ప్రతినిధులు,అభిమానులు, స్నేహితులు, హితులు, కార్యకర్తలు, గమనించాలని మంత్రి సుభాషి ఈసందర్భంగా పేర్కొన్నారు.

# మీకోసంలో ఐదు అర్జీలు. రామచంద్రపురం ఆర్డిఓ అఖిల

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ కార్యాలయములో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఐదు అర్జీలు వచ్చినట్లుగా రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు. వీటిలో రెండు 22ఎ నిషేధిత భూముల జాబితా నుండి తొలగించాలని ఒకటి సర్వే చేసి హద్దులు చూపించాలని, మరోకటి- కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలము కేటాయించాలని,ఇంకకటి- ఎంపిపి స్కూల్ చోడవరంలో పని చేయుచున్న ఆయా ఉద్యోగం పునరుద్దరించాలని కోరుతూ మొత్తం ఐదు ధరఖాస్తులు వచ్చాయన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు!

## రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు హెచ్చరిక.

## పలుచోట్ల పోలీస్ టికెట్లు ఏర్పాటు.

ప్రజాభూమి ,రామచంద్రపురం.



నూతన సంవత్సర సందర్భంగా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం మీడియాతో మాట్లాడుతూ మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించడం సైలెన్సర్లు తీసి శబ్ద కాలుష్యంతో వాహనాలు నడపడం డీజేలు ,రికార్డింగ్ డాన్సులు నిర్వహించడం తదితర చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో పోలీస్ పి కెట్లు ఏర్పాటు చేసే మన్నారు మైనర్ వాహనాలు నడిపిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలిగిన సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . అలాగే నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు .ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే రాదని ఈసంధర్భంగా హెచ్చరించారు.

# స్కేటింగ్లో సత్తాచాటి జాతీయ స్థాయికి ఎంపికైన శీల కుర్రోడు!

## జిల్లా, రాష్ట్ర స్థాయిలో రజక పథకాలు దక్కించుకున్న గగన్.

## శీల గ్రామంలో పరువు అభినందన వెల్లువలు.





ప్రజాభూమి, రామచంద్రపురం.

కాజులూరు మండలం శీల గ్రామానికి చెందిన ఎర్రంశెట్టి పట్టాభిరామయ్య కుమారుడు గగన్ విద్యలోనే కాకుండా క్రీడల్లో కూడా తను ప్రతిభ కనబరిచి స్కేటింగ్లో జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. అలాగే ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న గగన్ వైజాగ్ జిల్లాలో జిల్లాస్థాయి,, అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో స్కేటింగ్లో రెండు చోట్ల బంగారు పథకాలను దక్కించుకున్నాడు. అంతటితో ఆగకుండా జాతీయ స్థాయి పోటీలకు సైతం గగన్ ఎంపికయ్యారు. ఇదిలా ఉండగా గగన్ క్రీడల్లో తన పట్టుదలతో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి రాష్ట్ర స్థాయిని జాతీయ స్థాయికి ఎంపికవటం పట్ల శీల గ్రామంలో పలువురు ఈ సందర్భంగా అభినందించారు. అలాగే గగన వచ్చే నెలలో జరగనున్న జాతి స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని పరువు సందర్భంగా కోరుతున్నారు.

స్కేటింగ్ లో జాతీయ స్థాయికి ఎంపికైన గగన్.

జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్

జట్టు ఎంపికైనట్లు రాష్ట్ర స్పీడ్ స్కేటింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రమణ మహేష్, సంయుక్త కార్యదర్శి సంతోష్ కుమార్లు పేర్కొన్నారు. తిరుపతిలోని శ్రీశ్రీనివాస క్రీడా సముదాయం వేదికగా రెండ్రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి స్పీడ్ స్కేటింగ్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఇందులో పలు జిల్లాలకు చెందిన క్రీడాకారులు పోటీపడి -విధ కేటగిరిలో సుమారు 50 మంది క్రీడాకారులు వచ్చే నెల జనవరి మదురైలో జరిగే -తీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రతిభకనబరిచిన క్రీడాకారులకు ఐసీడీఎస్ డీపీవో పద్మజ పతకాలను ప్రదానం చేసారు. కార్యక్రమంలో స్కేటింగ్ అసోసియేషన్ అతినిధులు మురగానంద, ప్రతాప్, మణికంత, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# కాజులూరు మండల సైన్స్ ఫేయిర్ విజేతలు వీరే!

ప్రజాభూమి ,రామచంద్రపురం



కాజులూరు మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ ఫేయిర్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాజులూరులో విద్యార్థులను ఆకట్టుకునేలా జరిగింది. మండల విద్యాశాఖాధికారి శ్రీ పి. జాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు విచ్చేసారు. ప్రతీ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించడమే కాకుండా విద్యార్థులలో శాస్త్రీయ వైఖరులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బహుమతి ప్రదర్శన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థుల సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవడమే కాకుండా శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని పిలుపు నిచ్చారు. స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంపన కృష్ణమూర్తి పాల్గొని ప్రసంగించారు. కళాశాల అధ్యాపకులు రామ్ కుమార్, సూర్యనారాయణ మూర్తి జడ్జిలుగా వ్యవహరించారు. విద్యార్థుల వ్యక్తిగత విభాగంలో ప్రధమ స్థానం భాను వీర సాయి తేజ హైడ్రాలిక్ రోబోటిక్ ఆర్మ్ గొల్లపాలెం, ద్వితీయ స్థానం నవ సాత్విక్ ట్రైన్ ఆక్సిడెంట్ ప్రివెంట్ సిస్టమ్ కాజులూరు

విద్యార్థులు గ్రూప్ విభాగం ప్రధమ స్థానంలో సర్వింగ్ రోబోట్ కుయ్యేరు విద్యార్థులు, ద్వితీయ స్థానంలో విండ్ ఎనర్జీ జగన్నాధగిరి విద్యార్థులు టీచర్ ఎగ్జిబిట్ విభాగంలో ప్రధమ స్థానంలో పల్లిపాలెం ఉపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ జె. శామ్యూల్ బెన్ హర్, చింతా నారాయణ మూర్తి, కె. హరినాథ్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా మీడియా పనిచేస్తుండడం హర్షనీయం

## పాత్రికేయుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు నాల్గొవ స్థంభంగా పిలువబడే పాత్రికేయ రంగం ఎంతో విలువలతో కూడిన కత్తి మీద సాము వంటిదని వ్యాఖ్యానించారు . ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేసే ఏకైక వ్యవస్థ పాత్రికేయ రంగమే నని ఆమె అన్నారు.ప్రభుత్వాలు చేసే ప్రజోపయోగకర విధానాలను ప్రశంసిస్తూనే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే ధైర్యమున్న రంగమని అన్నారు. అటువంటి రంగాన్ని ఎంచుకున్న మీరు ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి మాతో పాటు మీరు కూడా తోడ్పాటునందించాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు టిడిపి రాష్ట్ర కమిటీ కార్యదర్శి వత్సవాయి సూర్యనారాయణ రాజు (మీసాల రాజు),ప్రత్తిపాడు మండల టిడిపి అధ్యక్షులు అమరాది వెంకటరావు, ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి), ఏలేశ్వరం మండల మాజీ జెడ్పీటీసీ జ్యోతుల వీరాస్వామి (పెదబాబు), ఏలేశ్వరం నగర పంచాయితీ కౌన్సిలర్ బొదిరెడ్డి గోపి,శంఖవరం మండల టిడిపి అధ్యక్షులు బద్ది రామారావు,బద్ధి రమణ,టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు (శివ), శంఖవరం మండల టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్,లంపకలోవ సొసైటీ మాజీ చైర్మన్ గొంతిన సురేష్,కార్మిక నాయకులు పత్రి రమణ,యువ నాయకులు యాళ్ల జగదీష్,యర్రాబత్తుల గోవిందునాయుడు,వెలుగుల నాని,అంబటి బుజ్జి,బొల్లు మనోజ్, కొండపల్లి శ్రీను పాల్గొన్నారు.

# అనంతపురం త్రీ టౌన్ సిఐ శాంతి లాల్ పై అత్యా కేసు నమోదు చేయాలి.

## ఐలాండ్ జాతీయ ప్రధాన కార్యదర్శి భక్త శివ డిమాండ్

## ప్రత్తిపాడు లో ఐలాజ్ ఆధ్వర్యంలో నిరసన.

ప్రజాభూమి ప్రత్తిపాడు






అనంతపురం త్రీ టౌన్ సీ ఐ శాంతి లాల్ పై హత్య కేసును నమోదు చేయాలని ఐలాజ్ జాతీయ ప్రధాన కార్యదర్శి బుగత శివ డిమాండ్ చేశారు సివిల్ వివాదంలో స్టేషన్ కి పిలిపించి తన చాంబర్లో అనంతపురం కు చెందిన సీనియర్ న్యాయవాది బీ.వీ .శేషాద్రిపై అనుచితంగా ప్రవర్తించి ,ఆయన మరణానికి కారణమైన అనంతపురం 3 టౌన్ సిఐ శాంతి లాల్ పైన , సిబ్బంది పైన హత్య కేసు నమోదు చేయాలని ఐలాజ్ డిమాండ్ సోమవారం ప్రత్తిపాడు కోర్టు వద్ద ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఐలాజ్ నిరసన చేపట్టారు సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకోకూడదని అత్యున్నత హైకోర్టు పోలీసులకి చాలాసార్లు ఆదేశాలు జారీ చేసినా తరచూ ఇటువంటి సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యం మితిమీరుతోందని, పోలీసులు చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారని, సీఐ పైన , ఆయన సిబ్బంది పైన హత్య కేసు నమోదు చేసి ఈ సంఘటనపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేయాలని బుగత శివ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఐలాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగత శివ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐలాజ్ రాష్ట్ర కోశాధికారి దేవి మాట్లాడుతూ వెంటనే న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని రూపొందించాలని, దానికి గాను న్యాయవాదులు ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐలాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగత శివ, రాష్ట్ర కోశాధికారి అవసరాల దేవి, ప్రత్తిపాడు బార్ వైస్ ప్రెసిడెంట్ రమణ%శీ% వీర వెంకట రావు, సీనియర్ న్యాయవాదులు బండారు నరసింహారావు, కూచిమంచి సూర్యప్రకాశరావు, రాయి అచ్యుత రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడిగా ఊట వీరబాబు

## ప్రత్తిపాడు మండల రిటర్నింగ్ ఆఫీసర్ పత్తివాడ వెంకటేశ్వరరావు వెల్లడి.

ప్రజా భూమి ప్రత్తిపాడు

ప్రతిపాడు మండలం మండల అధ్యక్షునిగా ఊట వీరబాబు నియామకం సోమవారం జరిగింది. అధ్యక్ష ఎన్నికలు భాగంగా ముగ్గురు అభ్యర్థులు అధ్యక్ష స్థానానికి నిలబడడం జరిగింది. ఈ ఇద్దరు అభ్యర్థులలో వూట వీరబాబు. కర్రి ధర్మరాజు గోన గాని గోపాల్ స్వామి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ ముగ్గురు నామినేషన్ దాఖలు చేయగా ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరించుకున్నారు. అంతిమంగా వూట వీరబాబు ను ప్రత్తిపాడు మండలం అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. యొక్క ప్రత్తిపాడు మండలం రిటర్నింగ్ ఆఫీసర్ పత్తివాడ వెంకటేశ్వరరావు మరియు జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్



ఆఫీసర్ కామినేని. జయశ్రీ ప్రత్తిపాడు మండలం ఎన్నికల అబ్జర్వేర్ బొల్లి శెట్టి రామకృష్ణ ప్రత్తిపాడు నియోజవర్గ ఇంచార్జ్ మట్ట మంగరాజు కాకినాడ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మూడి వెంకట్రావు ఏలేశ్వరం నియోజవర్గం బిజెపి నాయకులు పైల సుభాష్ చంద్రబోస్ ప్రత్తిపాడు మండలం పూర్వ అధ్యక్షులు కంద వీరస్వామి కార్యక్రమంలో పాల్గొని ఎన్నికైన అభ్యర్థికి ధ్రువీకరణ పత్రం పతివాడ వెంకటేశ్వరరావు ఇచ్చి అధ్యక్షునిగా వూట వీరబాబు ని ధ్రువీకరించడం జరిగింది ఈ సందర్భంగా వూట వీరబాబు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోని బూత స్థాయిలో పార్టీని బలోపేతానికి కృషి చేస్తానని అలాగే భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయ్య లాగా అన్ని విధాల నేను ప్రయత్నం చేస్తానని మా విజయానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ కి ప్రతిపాడు నియోజకవర్గ సీనియర్ నాయకులు సింగిల్ దేవ్ సత్తి రాజు కి కర్రి ధర్మరాజు కి కృతజ్ఞతలు అందరి నాయకు లకు కృతజ్ఞతలు తెలిపారు జరిగింది .కార్యక్రమంలో మండల భారతీయ జనతాపార్టీ నాయకులు పాల్గొన్నారు.



# దుకాణదారులు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

## చెత్తాచెదారాలు ఎక్కడపడితే అక్కడ వేయరాదు

## మున్సిపల్ చైర్మన్, కమిషనర్



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా ఉన్న కాంప్లెక్స్ గదులకు వేలకువేలు అద్దె కడుతున్నప్పటికీ, మా గదుల ముందర తోపుడుబండ్లు, ద్విచక్ర వాహనాలు ఇష్టం వచ్చినట్లు అడ్డం పెట్టడంతో మాకు వ్యాపారాలే జరగడంలేదని వ్యాపారాలు జరగకుంటే మున్సిపా లిటీకి అద్దె ఎలా చెల్లించాలని గుత్తేదారులు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సోమవారం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమిషనర్ రాముడు, మాజీ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణలు అక్కడికి చేరుకొని గుత్తేదారులను విషయం అడిగి తెలుసుకున్నారు. మా దుకాణాల ముందర ఇష్టాచారంగా ద్విచక్ర వాహనాలు పెడుతున్నారని ద్విచక్ర వాహనాలు అడ్డం పెట్టడంతో వ్యాపారాలు జరగలేదని వారు వాపోయారు. దీనికి పరిష్కారం చూపాలని వారిని కోరారు. అలాగే మహిళా మార్ట్ వెళ్లే తాపల కింద తోపుడుబండ్లు పెట్టడంతో చెత్తాచెదారాలు చేరి దుర్వాసనలు వెదజల్లుతున్నాయని వారి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వారు మీ సమస్యకు పరిష్కారం చూద్దామని మీరు కూడా చెత్తాచెదారులు వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని దుకాణదారులకు తెలిపారు.

# ప్రాణం లేని బొకే వద్దు... ప్రాణం ఉన్న మొక్కే ముద్దు

ప్రజాభూమి, పులివెందుల



గ్రీట్ విత్ గ్రీన్ తో శుభాకాంక్షలు తెలుపుదాం ప్రాణం లేని బొకే వద్దు, ప్రాణం ఉన్న మొక్కే ముద్దు అని పులివెందుల ఆర్.డి.ఓ జి.చిన్నయ్య పేర్కొన్నారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో జె.వి.వి. ఆధ్వర్యంలో జాతీయ సమాచార కార్య దర్శి సనావుల్లా జన విజ్ఞాన వేదిక రూపొందిన పచ్చదనంతో పలకరింపు గ్రీట్ విత్ గ్రీన్ అనే పోస్టర్ లను ఆర్డీవో చిన్నయ్య చేతులమీదుగా ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జె.వి.వి. తలపెట్టిన పచ్చదనంతో పలకరింపు, గ్రీట్ విత్ గ్రీన్ అనే కార్యక్రమం చాలా మంచి కార్యక్రమ మని కొనియాడారు. బొకేలు, గ్రీటింగ్లు రెండు రోజుల్లో పాడైపోతాయని, స్వీట్ల వలన ఆరోగ్యం చెడిపోతుందన్నారు. అదే పచ్చటి మొక్కలైతే మనిషికి ఆరోగ్యాన్ని కలిగించే ఆక్సి జన్ సరఫరా చేస్తుందన్నారు. పులివెందుల ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, పచ్చదనంతో పలకరించే సంస్కృతిని పాటించాలని ప్రచారం చేయాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో జల్లా శ్రీనివాస్, డి.ఎల్.డి.ఒ., జె.వి.వి.నాయకులు యస్.యం.డి. యూనస్ , మహ్మద్ ఇక్బాల్, నరసింహులు, హేమ లత, పాల్గొన్నారు.

# క్యాస్ట్ సర్వేపై ఎస్సీ సామాజిక వర్గీయులు అభ్యంతరాలు తెలపవచ్చు ఎంపీడీవో రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ళ:

ఈ ఏడాది జనవరిలో ప్రభుత్వం నిర్వహించిన క్యాస్ట్ సర్వేపై ఎస్సీ సామాజిక వర్గీయులు ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఆయా సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలకు తెలియజేయవచ్చని ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ కులాలకు సంబంధించిన జాబితాలను ఇప్పటికే ఆయా సచివాలయాల్లో ప్రదర్శించారని, అందుకు సంబంధించి ఎటువంటి అభ్యంతరాలు ఉన్న సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకువస్తే సరి చేస్తామన్నారు. కులముతో పాటు ఇతర వివరాలను కూడా ఒకసారి పరిశీలించుకోవాలని ఆయన తెలియజేశారు. సచివాలయ సిబ్బంది సైతం వీటిని గ్రామాల్లోని ఆయా వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేసి విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అభ్యంతరాలను మంగళవారం సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# రామాలయం,కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు

## పరిశీలించిన టిటిడి జేఈవో వీర బ్రహ్మం



ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్టలో ఏప్రిల్ లో జరగబోవు కోదండ రాముని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి వాటిని పరిశీలించేందుకు సోమవారం నాడు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం అధికారులతో సమీక్ష నిర్వహించారు అనంతరం రామాలయం పరిసర ప్రాంతాల్లో బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీ మరియు,వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీడను అందించే మహా వృక్షాలను నాటడం జరిగింది వాటిని పరిశీలించారు వాటిని సంరక్షించాలని అన్నారు అనంతరం కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అనేక అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అమెరికాలో ఘనంగా నాగార్జునరెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



అమెరికాలోని ఫ్లోరిడాలోని మయామిలో పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాజీ ప్రభుత్వ సలహాదారు పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఏపీ వారి పుట్టినరోజు పురస్కరించుకొని కుటుంబ సభ్యులతో మరియు అక్కడి తెలుగు ఎన్నారై తో పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సోషల్ మీడియా ద్వారా మరియు వాట్స్ అప్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి మరియు తెలుగు ఎన్ఆర్ఐలకు. నాహృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో పాటు అక్కడి తెలుగు ఎన్నారైలు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# మహిళ నిరసనతో విచారణ చేపట్టిన అధికారులు

ప్రజాభూమి, పులివెందుల




తనను తన అన్నదమ్ములు, బ్యాంకు అధికారులు వేధిస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ బషీరున్ బీ అనే మహిళ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు ప్లకార్డు చేతపట్టి నడిరోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టిన విషయం విధితమే ఇందుకు స్పందించిన ఆర్డిఓ చెన్నయ్య, తహశీల్దార్ నజీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ రాముడు, అర్బన్ సీఐ నరసింహులు తదితర అధికార యంత్రాంగం బషీరున్ బీ ఇంటి దగ్గరికి వెళ్లి విచారణ చేపట్టారు బషీరున్ బీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమె అన్నదమ్ములతో చరవాణి లో మాట్లా డారు. ఆమె పేరుతో ఉన్న ఒరిజినల్ డాక్యుమెంట్ల ను పరిశీలించి, బ్యాంకు అధికారులతో చర్చించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# రాజంపేట టిడిపి ఇన్చార్జ్ బత్యాల చంగల్ రాయుడు కె ఇవ్వాలి

## రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎస్ జిలాని భాష

ప్రజా భూమి ఒంటిమిట్ట:



రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తల్లి, తండ్రి లేని అనాథలా తయారైందని, తిరిగి పార్టీ గాడిలోపడి ఆరు మండలాల్లో కార్యకర్తలకు న్యాయం జరగాలంటే బత్యాల చెంగలరాయుడుకు ఇంచార్జి ఇవ్వాలని ఒంటిమిట్ట మండల మైనారిటీ నాయకుడు, రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ షేక్ జిలాని బాషా అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం రాజంపేట టీడీపీలో ఉన్న పరిస్థితి గతంలో ఎప్పుడు లేదని అయన అన్నారు. 2019 లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయిన సమయంలో ప్రతిపక్షంలో రాజంపేట ఇంచార్జి తీసుకోని రాత్రిపగళ్ళు వైసీపీ తో పోరాడిన నాయకుడు బత్యాల చెంగలరాయుడు అని జిలానిబాషా అన్నారు. బత్యాల ఇచ్చిన ధైర్యంతో తామంతా బయటకు వచ్చి పార్టీ కార్యక్రమాలు చేశామన్నారు. అయన ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రం కోసం చేసిన ఉద్యమం ఒక చరిత్ర లాంటిదని అయన అన్నారు. ఇక పార్టీ అధ్యక్షుడు చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు బత్యాల చెంగలరాయుడు ఆధ్వర్యంలో రాజంపేటలో 30 రోజులపాటు చేసిన రిలే నిరాహారదీక్షలు రాజంపేట చరిత్రలోనే ఒక మైలురాయి అని జిలానిబాషా అన్నారు. అన్ని సర్వేలు రాజంపేట లో బత్యాల చెంగలరాయుడుకు టీడీపీ టికెట్ ఇస్తే భారీ మెజారిటీతో గెలుస్తారని చెప్పాయన్నారు. మరి ఏమి జరిగిందో ఏమో చివరి నిమిషంలో టికెట్ రాయచోటి వ్యక్తికి ఇచ్చారని ఇలా ఎందుకు జరిగిందో ఇప్పటికి అంతుపట్టడంలేదని జిలానిబాషా అన్నారు. అప్పటికి అన్ని సర్దుకొని పార్టీకి చేశామన్నారు. కాబట్టే 85000 ఓట్లు వచ్చాయన్నారు. ఓడిపోయింది కేవలం 7016 ఓట్లతో అని అయన అన్నారు.దీనికి కారణం వైసీపీ ప్రభుత్వం జిల్లా కేంద్రం రాయచోటిలో పెడితే, అదే రాయచోటికి చెందిన వ్యక్తికి రాజంపేట టికెట్ ఇవ్వడాన్ని తటస్థులు జీర్ణించుకోలేకపోయారని అందువల్లే రాజంపేటలో ఓడిపోయామని అయన విశ్లేషించారు. ఇక ఓడిపోయిన తరువాత రాజంపేటలో టీడీపీ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని, రాష్ట్రంలో అధికారంలో వున్నా రాజంపేటలో ఒక్క కార్యకర్త సంతోషంగా లేదని జిలాని బాషా ఆవేదన వ్యక్తం చేసారు. త్వరలో స్థానికసంస్థల ఎన్నికలు ఉన్నాయని వాటిలో గెలవాలంటే బలమైన నాయకుడు ఇంచార్జిగా ఉండాలన్నారు. ఒక ఒంటిమిట్ట మండలం లోనే కాకుండా, మిగతా మండలాల్లో కూడా ఎంతో మంది బత్యాల చెంగలరాయుడుకు ఇంచార్జి ఇవ్వాలని కోరుకుంటున్నారని, అయన ఆశీర్వాదం కోసం తహ తహలాడుతున్నారని దీనికి కారణం బత్యాల నాయకత్వ పటిమే అన్నారు. కాబట్టి ఇప్పటికయినా అధిష్టానం అందరితో మాట్లాడి బలమైన నాయకుడు, ధైర్యస్తుడు ఐన బత్యాల చెంగలరాయుడుకు ఇంచార్జి ఇవ్వాలని, కార్యకర్తలకు న్యాయం చేయాలని డాక్టర్ షేక్ జిలాని బాషా అన్నారు. ఈ సమావేశంలో మరో మైనారిటీ నాయకుడు అమానుల్లా కూడా పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు శృతిమించితే కఠిన చర్యలు తప్పవు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు

ప్రజా భూమి పోరుమామిళ్ల :



నూతన సంవత్సర వేడుకలలో శృతిమించితే కఠిన చర్యలు తప్పవని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు ముఖ్యంగా డిసెంబర్ 31 రాత్రి పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో పోలీసుల ఆంక్షలు కఠినంగా ఉంటాయిని న్యూ ఇయర్ వేడుకలను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలిని ముఖ్యంగా 31 రాత్రి 9 గంటల నుంచి పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆంక్షల అమలులో ఉన్నాయని బహిరంగ ప్రదేశాల మద్యం సేవించడం, మద్యం తాగి మరియు సైలెన్సర్ తీసివేసి బైక్స్ నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు రాత్రి 9 గంటల నుండి బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు తల్లిదండ్రులకు పోలీసుల సూచన. బహిరంగంగా డీజేలకు అనుమతి లేదు.. బహిరంగ ప్రదేశాలలో అనగా ప్రతి టౌన్ లోని రోడ్ల పైన సర్కిల్ లలో నూతన సంవత్సర వేడుకల కు అనుమతి లేదు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని సూచించారు.

# కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది - టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి

పజాభూమి, వేంపల్లె



కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటుందని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక పట్టణంలోని టిడిపి పార్టీ ఆఫీసులో భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన క్యాలెండర్ను, డైరీ ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులకు టిడిపి పార్టీ తరపున ఏ సహాయం కావాలన్నా చేస్తానని చెప్పారు. భవన నిర్మాణ కార్మికుల ఆర్థిక బలోపేతం కోసం ఉచిత ఇసుక పాలసీని కూడా ప్రవేశపెట్టమన్నారు. తమ ప్రభుత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అందరూ సంతోషంగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సింగారెడ్డి రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, భవన నిర్మాణ కార్మిక సంఘం కడప జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ, జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, దస్తగిరి, బుజ్జిబాబు, చలపతి, కృష్ణయ్య, మల్లికార్జున, నామా వేమకుమార్, డక్కా రమేష్, దేరంగుల బాబు, షావలి, భాస్కర్, గోగుల శివ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం


ప్రజాభూమి ,వేముల



స్వచ్ఛమైన శుద్ధి తాగునీటిని ప్రజలకు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి, తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగి రెడ్డి లు అన్నారు. ఆదివారం సాయంత్రం వేల్పుల గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు రాగిపిండి సుధాకర్ రెడ్డి ఏర్పాటుచేసిన నూతన వాటర్ ప్లాంట్ ను పేర్ల శేషారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్థసారధి రెడ్డి, జోగి రెడ్డిలు మాట్లాడుతూ పేదలకు సురక్షిత మంచినీరు అందించాలని ఉద్దేశంతో రాగి పిండి సుధాకర్ రెడ్డి మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేదల పట్ల ఆయనకున్న అంకితభావం మాటల్లో చెప్పలేని మునుముందు ఇలాగే గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని ఏ సమస్య వచ్చినా వెనువెంటనే ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కావాలన్నా మమ్మల్ని సంప్రదిం చాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో రాగి పిండి హనుమంత్ రెడ్డి,పిండి శివ కేశవ రెడ్డి, లక్కిరెడ్డి అమర్ నాద్ రెడ్డి, లక్కిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, లక్కిరెడ్డి వీరారెడ్డి,లక్కిరెడ్డి జయరామి రెడ్డి, వేల్పుల చెరువు చైర్మన్ రాగిపిండి శ్రీనివాసులు రెడ్డిలు అలాగే గ్రామంలోని ప్రజలు, టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టిడిపిలోకి 27 కుటుంబాలు

ప్రజాభూమి ,వేముల



మండలంలోని వేల్పుల పంచాయతీలోని బెస్తవారిపల్లి గ్రామ టిడిపి నాయకుడు రంగారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి 27 కుటుంబాలు టిడిపిలోకి చేరారు. సాయంత్రం టీడీపీ నాయకుడు రంగారెడ్డి ఆధ్వర్యంలో సంపతి అశోక్ కుమార్,పట్టపాటి ఆంజనేయ,వల్లూరు గంగాధర,పీట్ల రామాంజనేయులు,అద్దాల మరి గంగరాజు,సిద్ధం రెడ్డి భాస్కర్ రెడ్డి,సిద్ధం రెడ్డి ఆనంద్ రెడ్డి,సిద్ధం రెడ్డి గంగిరెడ్డి,కంచర్ల నాగేశ్వరమ్మ,చిలకల అమీర్ భాష,పందిపోటు వీరాంజనేయులు,పందిపోటు వెంకటేష్,వల్లెపు అంకమ్మ,మేకల రామచంద్ర,గాండ్లపెంట దస్తగిరి,అలిదినే నారాయణ,అలిదినే లక్ష్మీనారాయణ,వల్లూరు ప్రీతి,సిద్ధం రెడ్డి పవన్ కుమార్ రెడ్డి, బాల కళ్యాణి,చామలూరు గంగాదేవి, గాండ్ల పెంట పిరాంబి, బెల్లంకొండ హుస్సేనమ్మ, బాడెళ్ళ మనోజ్, సిద్ధం రెడ్డి నీరజ, మూలి మల్లికార్జునరెడ్డి, షేక్ మౌలాలి, బూచుపల్లి ప్రతాపరెడ్డి మరికొందరికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారధి రెడ్డి,తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి,పేర్ల శేషా రెడ్డి లు టిడిపి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు

# విజిలెన్స్ ఎంక్వైరీ తర్వాత ప్రజలకు మా నిజాయితీ తెలియనుంది - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



విజిలెన్స్ ఎంక్వైరీ తర్వాత ప్రజలకు మా నిజాయితీ తెలియనుందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం స్థానిక వైఎంఆర్ కాలనీలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు లో మున్సిపాలిటీ లో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి, జగనన్న కాలనీలో భూముల కొనుగోలు విషయంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కోరిన ప్రకారం జరుగుతున్న విజిలెన్స్ ఎంక్వైరీని తాము స్వాగతిస్తున్నామని, ఈ నివేదిక అనంతరం ప్రజలకు తమ నిజాయితీ తేటతెల్లం కానుందని వివరించారు. విజిలెన్స్ అధికారులు జగనన్న కాలనీ కోసం భూములను ప్రభుత్వమే నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసి, వారికే నేరుగా నగదు చెల్లింపు చేసిందా అని విచారించుకోవాలని తెలిపారు. కలెక్టర్ కూడా విజిలెన్స్ నివేదికలో అవినీతి జరిగి వుంటే తెలిపే విధంగానే జరగని పక్షంలో కూడా అదే విధంగా తెలపాలని కోరారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తనను అవినీతి పరుడిగా నిరూపించలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, ఎంపిపి శేఖర్ యాదవ్, కౌన్సిలర్లు సుబ్బారెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, సత్యం, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, నాయకులు గంజికుంట ఆంజనేయులు, భీమునిపల్లె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రచయిత బొల్లు రామ్మోహన్ కు జిల్లా రచయిత సంఘం అధ్యక్షులు పరామర్శ

ప్రజాభూమి పోరుమామిళ్ల:

బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్లకు చెందిన రచయిత బొల్లు రామమోహన్ తండ్రి బొల్లు సిద్దయ్య ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా రచయిత సంఘం అధ్యక్షులు మూల మల్లికార్జునరెడ్డి, బొల్లు రామ్మోహన్ స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా బొల్లు రామ్ మోహన్ తండ్రి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. వారి వెంటఅధికార భాషా సంఘం కార్యవర్గ సభ్యులు తవ్వా వెంకటయ్య, డాక్టర్ సాయి ప్రసాద్, చంద్రశేఖర్, మహేష్, ఉన్నారు.



# సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ

**ప్రజాభూమి, పుట్లూరు.**

పుట్లూరు మండలంలోని బస్టాండ్ సర్కిల్ నందు కేంద్ర హోమ్ మంత్రి పదవి నుంచి తొలగించాలని సోమవారం సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలోర్యాలీ, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగాసిపిఐ, సిపిఎం, పార్టీల మండల కార్యదర్శులు డి,పెద్దయ్య, సూరి మాట్లాడుతూ! భారతదేశం లోని భూమి మీద జీవనం ఉన్న ప్రతి జీవికి మానవులు, జంతువులు, వృక్షాల కు హక్కులు కల్పిస్తూ రాజ్యాంగం సృష్టించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని పార్లమెంటు సమావేశాలలో హోం మంత్రి అమిత్ షా గారు అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణం దేవుని భక్తి ఉంటే అది వారి వారి వ్యక్తిగతం, నిజంగా దేవుడు వల్ల న్యాయం జరిగితే న్యాయస్థానాలే ఉండేవి కావు. స్త్రీలకు సమాన హక్కులు కల్పించే బిల్లును పార్లమెంట్లో పాస్ కాకపోవడంతో నిరసనగా డాక్టర్ బి.ఆర్,అంబేద్కర్ క్యాబినెట్ పదవికి రాజీనామా చేశారు.




అలాగే గాంధీ పన్నులు (ట్యాక్స్) ఎవరైతే కడతారో వారికి మాత్రమే ఓటు హక్కు ఇవ్వాలి అని, నెహ్రూ రాజు కుటుంబీకులకు మరియు 100 ఎకరాల భూమున్న వారికి మాత్రమే ఓటు హక్కు ఇవ్వాలి అని, వల్లభాయ్ పటేల్ డిగ్రీ చదివిన వారికి మాత్రమే ఓటు హక్కు ఇవ్వాలి అని చెప్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రం హిందువు, క్రిస్టియన్, ముస్లిం అని కాదు, ఎస్సీ, ఎస్టీ, బీసీ,అని కాదు, 18 ఏళ్ల వయసు నిండిన వారి నుంచి వయోవృద్ధుల వరకు ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఆయన కల్పించిన ఓటు హక్కుతోనే మీరు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైనారు. ఆయన ఇచ్చిన రాజ్యాంగం గ్రంథం పై ప్రమాణం చేసి మంత్రివి అయినారు. ఆయన ఇచ్చిన ఓటు హక్కుతో మంత్రి అయిన మీరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని పదే పదే నామం మననం చేసుకునే బదులు దేవున్ని మననం చేసుకుంటే ఏడు జన్మలకు సరిపడా పుణ్యం వస్తుందని అవమానించినందుకు భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి మంత్రి పదవికి రాజీనామా చేయాలని చెప్పి వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవ సాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పెద్దిరాజు, పెద్దయ్య, ఓబుళపతి, భాస్కర్ రెడ్డి, పెద్దన్న, నాగభూషణం, శివ, కుల్లాయప్ప, దేవరాజు, ఆదినారాయణ, నారాయణ, నాగముని, రామంజి, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ పీ ఎస్ గ్రేటర్ రాయలసీమ కన్వీనర్ గా న్యాయవాది దేరంగుల ముత్యాలు నియామకం..

**ప్రజాభూమి బ్యూరో, అనంతపురము**




రిజర్వేషన్ పోరాట సమితి (ఆర్ పి ఎస్) గ్రేటర్ రాయలసీమ కన్వీనర్ గా తిరుపతి జిల్లాకు చెందిన ప్రముఖ న్యాయవాది, బహుజన ఉద్యమ నాయకులు దేరంగుల ముత్యాలును ఆర్ పి ఎస్వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు నియమించారు. ఈ మేరకు ఆయన సోమవారం నియామక పత్రాన్ని దేరంగుల ముత్యాలకు అందజేశారు. ఈ సందర్భంగా పోతుల నాగరాజు మాట్లాడుతూ, రాజ్యాంగ పరిరక్షణకు, ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాలన్నా, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ జరగాలన్నా, చట్టసభల్లో బీసీలకు, మైనార్టీ లకు రిజర్వేషన్లు అమలు కావాలన్నా, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలన్నా, నాణ్యమైన విద్య, వైద్యం ప్రజలకు దక్కాలన్నా ఉద్యమాలే శరణ్యమని అన్నారు. ఈ నేపథ్యంలో ఆర్ పి ఎస్ ఉద్యమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా గ్రేటర్ రాయలసీమ కన్వీనర్గా ఈ ఈ నియామకం చేపట్టామన్నారు. గ్రేటర్ రాయలసీమ జిల్లాల పరిధిలో ఉద్యమాన్ని బలంగా చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని భావించి, ఉద్యమాన్ని ముందుకు నడిపించే కార్యక్రమంలో భాగంగానే చర్యలు చేపట్టే ఉన్నారు. ఈ సందర్భంగా ఆర్ పి ఎస్ రాయలసీమ జిల్లాల ప్రతినిధులు ముత్యాలును అభినందించారు.

# జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 74 పిటీషన్లు

**ప్రజాభూమి, అనంతపురము**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. పోలీస్ కానిస్టేబుళ్ల అభ్యర్థులకు ఈవెంట్స్ జరుగుతుండటంతో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆ ప్రక్రియను స్వీయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 74 పిటీషన్లు వచ్చాయి. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మహిళా పి.ఎస్. సి.ఐ వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థల ఆక్రమణదారులకు నోటీసులు - ఆర్డీవో మహేష్

## ప్రజాభూమి కథనానికి స్పందన

**ప్రజాభూమి, ముదిగుబ్బ**



ముదిగుబ్బలోని కస్తూరిబా కాలనీలో ప్రభుత్వ స్థలాల్లో ఆధారాలు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారికి నోటీసులు ఇచ్చి ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని ధర్మవరం ఆర్డీవో మహేష్ తహసిల్దార్ నారాయణ స్వామికి ఆదేశించారు. శనివారం ప్రజా భూమిలో మినీ స్టేడియం స్థలంలో ఆక్రమణలు – జరుగుతున్న నిర్మాణాలు వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు సోమవారం పరిశీలించారు. కాలనీలో పలువురు ఫ్యూచర్ నీడ్స్ కు కేటాయించిన స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు జరుపుతున్న విషయం గుర్తించారు. నిర్మాణదారుల వద్ద ఉన్న పట్టాలు ఏ అధికారి, ఏ హోదాలో, ఏ విధంగా ఇచ్చారని ప్రస్తుత తహసిల్దార్ ను ఆర్డిఓ అడిగారు. అందుకు సంబంధించిన రికార్డులను చూపాలని పేర్కొనగా కార్యాలయంలో వాటి రికార్డులు లేవని తహసిల్దార్ బదులిచ్చారు. ఎన్నికల ముందు ఏసీబీకి పట్టుబడిన అప్పటి తాసిల్దార్ అన్వర్ హుస్సేన్ సమయంలో ఆరికార్డులు మాయామైనట్లు పలువురు అధికారుల దృష్టికి తెచ్చారు. అదేవిధంగా కాలనీ అప్రూవల్ వెంచర్లో 414 ప్లాట్ల వరకు ఉండగా 500 వరకు ఇక్కడ పట్టాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ అదనపు నెంబర్ల ప్లాట్లు అన్ని ఫ్యూచర్ నీడ్స్, మినీ స్టేడియం కు కేటాయించిన స్థలాలలోనివిగా గుర్తించి వాటికి నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ ఆదేశాలు ఇచ్చారు.

# పప్పు శనగ పంటకు పంట భీమా ఆఖరి తేది డిసెంబర్ 31 ఏవో కాత్యాయని

**ప్రజాభూమి, పుట్లూరు.**



పప్పు శనగ పంటకు పంట బీమా ఆఖరు తేది డిసెంబర్ 31అని, ఒక ఎకరానికి 450రూపాయిలు చెల్లించాలని,మండల వ్యవసాయ అధికారిని కాత్యాయిని తెలిపారు. ప్రస్తుతం పప్పు శనగ అంత ఆశాజనకంగా లేదని, కాబట్టి విలేజ్ ఇన్సూరెన్స్ స్కీమ్ లో భాగంగా ప్రతి గ్రామంలో నిర్వహించే పంట కోత ప్రయోగాల ఆధారంగా వచ్చే దిగుబడి నీ పరిగణ లో తీసుకొని ఇన్సూరెన్స్ వర్తిస్తుందని మండల వ్యవసాయ అధికారిని (ఎం ఏ ఓ) తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణం అనుకూలంగా లేకపోవడం వలన పప్పు శనగ పంట కు ఫ్యూజేరియం విల్ట్, అలాగే వేరు కుళ్ళు తెగుళ్ళు ఉధృతి అధికంగా ఉందని, వాటి నివారణకు గాను హెక్సాకొనజోల్ 400 మీ.లి లేదా థియోఫనేట్ మిథైల్ 400 మీ.లి ఒక ఎకరానికి నేల మొత్తం తడిచేల పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే ప్రస్తుతం పప్పు శనగ పంట మండల వ్యాప్తంగా 6242 హెక్టార్లలో సాగు లో ఉంది. పంట పరిస్థితి గురించి శింగనమల శాసనసభ్యులు మేడం వారికి తెలియజేయడం జరిగింది. వారు పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి తగు చర్యలు తీసుకుంటాం అని సూచించారు.

# ఉన్నత పాఠశాల అభివృద్ధికి 20,000 వితరణ

**ప్రజాభూమి, రాప్తాడు**



మండల కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాల అభివృద్ధికై ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో విజయలక్ష్మి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయునికి సోమవారం 20 వేల రూపాయలను వితరణ చేశారు . ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉన్నత స్థానాల్లో ఉన్నవాళ్లు ప్రభుత్వ విద్యార్థుల అభివృద్ధికై పాఠశాలల అభివృద్ధికై తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆమె సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఆటపాటల్లో విద్యలో బాగా రాణించి క్రమశిక్షణతో గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చేలా ఉపాధ్యాయులు వారిని తయారు చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు సర్పంచ్ సాకే తిరుపాల్, శివ, పిడి కేశవ్ మూర్తి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అధిక ధరలకు మద్యం విక్రయిస్తే కఠినచర్యలు-కల్లును కల్తీ చేస్తే క్రిమినల్ కేసులు

**-కర్ణాటక మద్యం రాకుండా గట్టి నిఘా**

**-ఆకస్మిక తనిఖీలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్**

**ప్రజాభూమి,హిందూపురం టౌన్**

మద్యం దుకాణాల నిర్వహకులు నిర్ణయించిన ధరల కన్నా అధిక ధరలతో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్, ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య హెచ్చరించారు. సోమవారం అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి, ఏ.ఈ.ఎస్ నరసింహతో కలిసి స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లో రికార్డులను పరిశీలించారు. అనంతరం హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల కల్లు దుకాణాలలో కల్లు శాంపిల్స్ సేకరించి పరీక్షల నిమిత్తం చిత్తూరు కెమికల్ ల్యాబ్ కు పంపించినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, ల్యాబ్ కు పంపిన పరీక్షల్లో ఎక్కడైనా కల్తీ



జరిగినట్లురుజువైతే కల్తీ కల్లు తయారీ దారులమీద క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేస్తామన్నారు. అలాగే ముద్దాయిల మీద బైండోవర్ కేసులు నమోదు చేయాలని సూచించారు. దీనికి తోడు మద్యం దుకాణాలను రోజూ తనిఖీ నిర్వహించి మద్యం దుకాణాలలో ఎం.ఆర్.పి ధరలకు మాత్రమే మద్యం విక్రయించేలా చూడాలన్నారు. అలాగే మద్యం దుకాణా దారులు నియమ, నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోవాల న్నారు. ఎం.ఆర్. పి ధరలకు మించి మద్యం విక్రయిం చినా, బెల్టు దుకాణాలకు మద్యం సరఫరా చేసినా తొలి కేసు కింద రూ. 5 లక్షల జరిమానా విధించడం జరుగుతుందని, రెండోసారి కేసుకు షాపు లైసెన్స్ రద్దు చేయనున్నట్లు డిప్యూటీ కమిషనర్ చెప్పారు. కాగా నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భంగా అక్రమ కర్ణాటక రాష్ట్ర మద్యం జిల్లా లోనికి ప్రవేశించకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిఐ లక్ష్మీ దుర్గయ్య, ఎస్ఐలు పృథ్వీ, ఫరూక్, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, రమణ, సతీష్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు ఆంజనేయులు, సుధాకరెడ్డి, శివకుమార్, రవీంద్ర, కుమార్, రంగధామ, ఉస్మాన్, విశాలాక్షి పాల్గొన్నారు.

# పప్పు శనగ పంటలను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘాల నాయకులు

**ప్రజాభూమి, పుట్లూరు**

పుట్లూరు మండలంలోని కందికాపుల, చింతకుంట , గ్రామాల్లో రైతులు సాగు చేసిన పప్పు శనగ పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినదిఈసందర్భంగా పంటలు పరిశీలించిన కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు, రైతు సంఘం మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్ లు మాట్లాడుతూ పుట్లూరు మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో రబీ సీజన్లో రైతులు పప్పుశనగ పంట పై ఆధారపడి సాగు చేసిన పరిస్థితులు మనం చూస్తున్నాము ఇలా రైతులు సాగు చేసిన పప్పు శనగ పంట ఏవైతే ఉన్నాయో చాలామంది రైతులకు సంబంధించిన పంటలు ఆకాల వర్షాలకు ,తుఫానుల కారణంగా పులుసు కారిపోయి మరియు తెగుళ్ల కారణంగా పంటలు పూర్తిగా నష్టపోవడం జరిగినది గత ప్రభుత్వ హయాంలో పప్పు శనగ పంటలకు మరిన్ని రకాలుగా రైతులు సాగు చేసిన పంటలకు ప్రభుత్వమే రైతుల తరఫున ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించి రైతులకు పంట నష్టపరిహారం అందించిన సందర్భాలు ఉండేవి ప్రస్తుతం



ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం రైతులతోనే ఇన్సూరెన్స్ డబ్బులను కట్టించుకుంటూ అది కూడా కేవలం పప్పు శనగ మరియు మొక్కజొన్న, ఈ రెండు రకాల పంటలకు మాత్రమే ఇన్సూరెన్స్ డబ్బులను కట్టించుకోవడం ఇది ఎంత మాత్రం సమంజసం అని రైతుల పక్షాన మేము అడుగుతున్నాము మండలం వ్యాప్తంగా పప్పు శనగ, కంది ,పచ్చజొన్న, మొక్కజొన్న, కొర్ర, ఉద్ది ,పెసర, వేరుశనగ, ఇలా అన్ని రకాల పంటలు రైతులు సాగు చేసిన పరిస్థితులు మనం చూస్తున్నాం కానీ ప్రభుత్వాలు మాత్రం కేవలం పప్పు శనగ పంటకు మొక్కజొన్న పంటలకు మాత్రమే ఇన్సూరెన్స్ డబ్బులు కట్టించుకుంటూ ఉన్నది ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మేము తీవ్రంగా ఖండిస్తున్నాం ఎందుకంటే రైతులు సాగు చేసినటువంటి అన్ని రకాల పంటలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ బీమా డబ్బులు చెల్లించి



ప్రతి రైతుకు ఎకరాకు 30 వేల రూపాయలు పెట్టుబడి అయినది ప్రభుత్వం వెంటనే రైతులకు పంట నష్టపరిహారాన్ని ఎకరాకు 30 వేల రూపాయలు అందజేయాలని డిమాండ్ చేస్తున్నాం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే రాబోయే రోజుల్లో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి కూడా మేము సిద్ధమవుతామని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకులు ఎల్లనూరు రామచంద్రారెడ్డి ,మండల గౌరవ అధ్యక్షులు టి.బాలగురయ్య, ఉపాధ్యక్షుడు బుసగాని.చిన్నకృష్ణుడు, రైతు సంఘం జిల్లా నాయకులు ఎన్.గోపాలకృష్ణ, రైతు సంఘం మండల నాయకులు ఎ.చిన్నకుళ్ళాయప్ప, రైతులు ప్రసాద్,ఆంజనకుళ్ళాయప్ప, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ సిపిఐ నిరసన -క్షమాపణలు చెప్పేవరకు ఆందోళనలు

**ప్రజాభూమి, హిందూపురం టౌన్,**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఉద్దేశించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఇందిరాపార్క్ నుండి పట్టణ పురవీధుల గుండా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ లో నిరసన వ్యక్తం చేశారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ నిరసన చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు జడ్పీ శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించే పద్ధతిలో మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పడంతోపాటు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అమిత్ షా పార్లమెంట్ లో దేవుణ్ణి తెలుసుకుంటే స్వర్గానికి పోతామని అవహేళన చేస్తూ మాట్లాడుతుంటే పార్లమెంట్ లో ఉన్న దళిత ఎంపీలు, బీసీ ఎంపీలు నోరు మెదుపకుండా మౌనంగా వహించారంటే బిజెపి పార్టీ యొక్క ఆలోచన ఇలాంటిదో దేశ ప్రజలందరూ ఆలోచించాలన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తొలగించి ఆ స్థానంలో మన ధర్మ శాస్త్రాన్ని అమలు చేసి మను ధర్మ శాస్త్రం ప్రకారం ఈ




దేశాన్ని పరిపాలించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న బిజెపి పార్టీ అంబేద్కర్ ని ఈ విధంగా అవమాన పరుస్తూ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి, తమ పదవికి రాజీనామా చేసేవరకు సిపిఎం పార్టీగా ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామకృష్ణ, యూనియన్ నాయకులు శివ, ఐద్వా సంఘం జిల్లా కోశాధికారి చంద్రమ్మ, సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు గంగమ్మ, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ రాయుడు, నారాయణ, నాజియా, షకీలా, ఆదిలక్ష్మమ్మ, సరస్వతి, సుమేర, సల్మా, సానియా, శశికళమ్మ పాల్గొన్నారు.

# పూడికతీతపై ప్రణాళికలు సిద్ధం చేయండి

**-సమీక్షా సమావేశంలో డిఈ మోహన్**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

హిందూపురం పురపాలక సంఘ వ్యాప్తంగా అన్ని వార్డుల్లోనూ మురుగు కాలువలను పరిశీలన చేసి పూడికతీత పనులపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్యూనిటీ కార్యదర్శులకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్ సూచించారు. సోమవారం పురపాలక సంఘ కార్యాలయంలో ఏఈ శంకర్, శానిటరీ ఇన్స్ స్పెక్టర్ నిజాముద్దీన్ తో కలిసి డిఈ మోహన్ పురపాలక సంఘ వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో ఉన్న ఎమ్యూనిటీ, శానిటేషన్ కార్యదర్శులతో పూడికతీత పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనికోసం ఎమ్యూనిటీ, శానిటేషన్ కార్యదర్శులు సమన్వయంతో వారి వారి సచివాలయాలు పరిధిలో మురుగు కాలువలను పరిశీలన చేసి, ఏ ఏ ప్రాంతాలలో మురుగు కాలువలు పేరుకు పోయినాయి, ఎన్ని మీటర్ల వరకు పేరుకు పోయాయి, జెసిబి లు ఎక్కడ అవసరం ఉన్నాయి, మనుషులు ఎక్కడ అవసరం ఉంది తదితర వివరాలతో



పాటు ఎంత ఖర్చు అవుతుందన్న సమగ్ర వివరాలతో ప్రణాళికలను సిద్ధం చేసి కార్యాలయానికి అందజేయాలన్నారు. అందజేసిన వెంటనే పూడిక తీసే కార్యక్రమాన్ని చేపట్టి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా అందరం కలిసి తీర్చి దిద్దుదామన్నారు. ఈ సమావేశంలో ఆయా సచివాలయ పరిధిలో ఉన్న ఎమ్యూనిటీ, శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677